
"పిల్లలే ప్రముఖులు" అనే వారినుండి సెలవులలో బైబిల్ తరగతులు
ఉపాధ్యాయుల చేతిపుస్తకము
భాగము
2
టైం
మెషిన్
ఉపాధ్యాయుల చేతిపుస్తకము
అన్ని వయసుల వారికి

# టైం మెషీన్

## (కాల యంత్రం)




**"పిల్లలే ప్రముఖులు" అనే వారినుండి సెలవులలో బైబిల్ తరగతులు**

**ఉపాధ్యాయుల చేతిపుస్తకము**

**అన్ని వయసుల వారికి**

**భాగము 2: 1 - 13 పాఠములు**

**వెబ్సైటు:**

**www.ChildrenAreImportant.com/machine/**


"పిల్లలే ప్రముఖులు" అనే బృందమంతతికి వందనాలు

సంపాదకులు మరియు సృజనాత్మకత కలిగిన బృంద నాయకులు : Flor Boldo

స్థాపించిన వారు : Dwight y Kristina Krauss

రచయిత : Suzanna Kangas (Suki)

సృజనాత్మకత కలిగిన బృందం : Jennifer Sánchez, Areli Salinas, Ramón Martínez, Marlon Hernández.

నిర్మాత : Julio Sánchez

నిర్మాణ పర్యవేక్షణ : Suzanna Kangas (Suki)

సలహాదారులు : Mike y Vickie Kangas

చిత్రములు : Lindy & Friends in collaboration with NosrettepArt

**www.lindyandfriends.com**
Linda P. Romero

అభిమానుల పేజి పర్యవేక్షణ : Verónica Toj

# పరిచయ వాక్యాలు

“టీం మెషిన్” భాగం 2 అను బైబిల్ స్కూలుకు సుస్వాగతం!

న్యాయ తీర్పు బృందం టీం మెషిన్ ద్వారా యేసు జీవితమును గూర్చి తెలుసుకొనుటకు గత కాలంలోనికి వెళ్లి, వారు నేర్చుకున్న సంగతులను మనతో పంచుకుంటారు మరియు ఈ ఆధునిక సమాజంలో ఈ బృందం యొక్క జీవితం మీద యేసు చేసియున్న క్రియలు ఎటువంటి ప్రభావంను చూపుతాయి అన్న సంగతులను కూడా తెలియపరుస్తారు. “న్యాయ తీర్పు” భాగములో మన పిల్లలు నేర్చుకున్న సంగతులను తమ జీవితంలో అన్వయించుకొని వాటిని ఎలా అభ్యసించాలని ఈ చేతి పుస్తకము ద్వారా నేర్చుకుంటారు. ఈ అన్వయింపులు ఆధునికతకు సంబంధించినవిగా ఉంటాయి మరియు అవి ముఖ్య పాఠంలో నుండి తీయబడియున్నవి. ఉదాహరణకు : ప్రజలందరిని దేవుని సృష్టిగా చూడడం. “ఇంటిపని” భాగములో వారు నేర్చుకున్న పాఠములను అభ్యసించుటకు పిల్లలకు అవకాశం ఇస్తుంది. ఉదాహరణకు : ఎవరైనా మీకు మోసం చేసిన లేక మీకు కోపం పుట్టించిన వారితో గొడవ పడకండి. దానికి బదులుగా సమాధానం కలిగియుండండి, దేవుడు మీకు సమాధానం ఇచ్చుటకొరకు మరియు వారికొరకు కూడా ప్రార్థించండి. మీకు అనిపించినదానిని గూర్చి మీ సండే స్కూలు ఉపాధ్యాయులతో మాట్లాడండి. “జీవిత చరిత్ర” అనే విభాగము సమాజములో న్యాయమూర్తి, మిషనరీ మరియు వ్యాపారి, ఇంకా అనేక విధములైన వృత్తులుగలవారు ఎలా ప్రజలకు ఉపయోగపడతారోఅనుదానిని గూర్చి మరియు అనేక విధములైన వృత్తులను గూర్చి పిల్లలకు చక్కగా బోధిస్తుంది. ఆయా దేశాలలో ఉన్నటువంటి ప్రజలు తమ వృత్తులను దుర్వినియోగం చేసికొనిన కారణాన్నిబట్టి ఈ విభాగములో చెప్పబడిన మరికొన్ని వృత్తులు చెడు దృక్పథంతో చెప్పబడ్డాయి. వృత్తులు కలిగియున్నప్పుడు సరియైన విధంగా ఎలా నడుచుకోవాలో మరియు అటువంటి పరిస్థితులలో యేసు ఎలా నడుచుకుంటాడో అనే విషయమును గూర్చి మీరు బోధించడానికి ఇది సరియైన సమయము. మీ తరగతిలోనున్న పిల్లలే పెద్దవాళ్లై, ఏదైనా వృత్తిలో ఉండి, ఆ అధికారమునుబట్టి దుర్వినియోగం చేసుకోకుండా, సరియైన విధంగా నడుచుకొని, ఇతరులకు మంచి చేస్తారేమో, ఎవరికీ తెలుసు? పిల్లలు నివసిస్తున్న దేశములోను లేక వారు నివసించే ప్రజల మధ్యలోను యేసు కొరకు వెలుగును ప్రసరిస్తారు.

విద్యార్థుల పుస్తకాలలో ఉన్నటువంటి వినోదాత్మకమైన నాటికలు, ఆటలు మరియు అనేక విధములైన వినోదాలను పిల్లలు బాగుగా సంతోషిస్తారు. పెద్ద విద్యార్థులు ప్రశ్నల విభాగములో బాగుగా స్పందిస్తారు. అయితే సరియైన జవాబును ఇవ్వడమనేది ముఖ్యము కాదు గానీ వారి స్వంత జీవితాలలో యేసు నుండి నేర్చుకొనిన విలువైన

సూత్రాలను అన్వయించుకుంటారు. ప్రతి వారము ఒక క్రొత్త కార్డును పొందుకొనుట ద్వారా ప్రతి రోజు తరగతికి హాజరు కావడానికి మంచి ప్రేరణగా ఉంటుంది.

ఉపాధ్యాయులారా, మీ జీవితముతోనూ మరియు ప్రతి యొక్క పాఠములోను మీ విద్యార్థులతోనూ దేవుడు తప్పకుండ మాట్లాడుతాడని, ఆయన ఈ ప్రపంచమును మార్చుటాడని మేము ఖచ్చితంగా చెప్పగలం. తరువాతి తరమును తర్ఫీదు చేయడానికి ఇంతకంటే ఉత్తమమైన మార్గం ఇంకొకటి లేదు! మీ పిల్లల హృదయాలలో దేవుడు కార్యము చేసినప్పుడు మీ ప్రాంతములో ఎటువంటి కార్యాలు జరుగుతాయో మరియు దురవస్థలలో ఉన్నటువంటి ఇతరులకు దగ్గర అవ్వడానికి వారికి ఎలా సహాయపడుతాడో ఊహించుకొనండి. పిల్లలకు బోధించు మహా ఉన్నతమైన ఈ పరిచర్యలో సేవ చేయుటకొరకు దేవుడు మిమ్ములను గొప్పగా అశీర్వదించాలని మేము ప్రార్థన చేస్తున్నాము.

క్రీస్తునందలి ప్రేమతో,

పిల్లలే ప్రముఖులు యొక్క సృజనాత్మక బృందం


Flor Boldo


Dwight y Kristina Krauss


Julio Sánchez


Marlon Hernández


Miguel y Vickie Kangas


Jennifer Sánchez


Areli Salinas


Ramón Martínez


Suzanna Kangas (Suki)


Verónica Toj

# విషయ సూచిక

## యేసువలె పట్టించుకోండి

1

**4000 మందికి ఆహారము పెట్టుట : మత్తయి.15:29-38**

యాకోబు పత్రిక 2:15-16 " ఒక సోదరునికి గాని, సోదరికి గాని కట్టుకోడానికి బట్టలు, ఆ రోజు తినడానికి భోజనం అవసరం అయితే, 16మీలో ఒకడు అలాటి వారితో, "శాంతిగా వెళ్ళు, వెచ్చగా ఉండు, తృప్తిగా తిను" అని చెబితే ఏం ప్రయోజనం?"

## ప్రతియొక్కరికి అందుబాటులో ఉండండి

2

**బావి దగ్గర ఒక స్త్రీ : యోహాను.4:4-15**

రోమా పత్రిక 12:16 "ఒకరిపట్ల ఒకరు ఏక మనసు కలిగి ఉండండి. గొప్పవాటి గురించి ఆలోచించవద్దు. దీనులతో సహవాసం చెయ్యండి. మిమ్మల్ని మీరు తెలివైన వారని అనుకోవద్దు."

## అన్నిటికీ ఇది యోగ్యమైనదే

3

**శ్రీమంతుడైన యౌవ్వన పాలకుడు : మార్కు. 10:17-27**

మార్కు 8:35 "ఎందుకంటే తన ప్రాణాన్ని దక్కించుకోవాలని చూసేవాడు దాన్ని పోగొట్టుకుంటాడు. కాని నా కోసం, సువార్త కోసం తన ప్రాణాన్ని కోల్పోయేవాడు దాన్ని దక్కించుకుంటాడు."

## యేసు ఆజ్ఞలను అనుసరించండి

4

**యేసు 10 కుష్టు రోగులను స్వస్థపరిచాడు : లూకా.17:11-19**

ఫిలిప్పీ పత్రిక 4:6 "దేన్ని గూర్చీ చింతపడవద్దు. ప్రతి విషయంలోను ప్రార్థన విజ్ఞాపనలతో కృతజ్ఞతాపూర్వకంగా మీ విన్నపాలు దేవునికి తెలియజేయండి."

## 5 యేసువలె తగ్గించుకొని ఉండండి

**యేసు తన శిష్యుల పాదాలను కడిగాడు : యోహాను.13:3-17**

ఫిలిప్పీ పత్రిక 2:3-4 "స్వార్థంతో గానీ వృథాతిశయంతో గానీ ఏమీ చేయవద్దు. వినయమైన మనసుతో ఇతరులను మీకంటే యోగ్యులుగా ఎంచుకోండి. 4మీలో ప్రతివాడూ తన సొంత అవసరాలే కాకుండా ఇతరుల అవసరాలను కూడా పట్టించుకోవాలి."

## 6 యేసువలె ఆసక్తి కలిగియుండండి

**యేసు బల్లలను విసరివేయుట : మార్కు.11:15-17 (యోహాను.2:13-17)**

మత్తయి 23:13 "అయ్యో, ధర్మశాస్త్ర పండితులారా, పరిసయ్యులారా, మీరు కపట వేషధారులు. మీకు శిక్ష తప్పదు. ఎందుకంటే మనుషులు పరలోకరాజ్యంలో ప్రవేశించడానికి మీరు అడ్డుగా ఉన్నారు. "

## 7 యేసు హృదయం బయలుపరచబడుట

**గేత్సేమనే తోట : మత్తయి.26:36-39, 47-54**

లూకా 6:27 "వింటున్న మీతో నేను చెప్పేదేమిటంటే మీ శత్రువులను ప్రేమించండి. మిమ్మల్ని ద్వేషించే వారికి మేలు చేయండి."

## 8 అన్యాయము

**యేసు తీర్పు తీర్చబడుట : మార్కు.14:57-65, 15:1-15**

యెషయా 53:9 " అతడు చనిపోయినప్పుడు నేరస్థులతో అతన్ని సమాధి చేశారు. ధనవంతుని దగ్గర అతన్ని ఉంచారు. అతడు ఏ నేరమూ చేయలేదు. అతని నోట మోసం ఎప్పుడూ లేదు." .

## 9 మరణములో జీవము

**యేసు సిలువకు వేయబడుట : మత్తయి.27:27-31, 45-54**

యెషయా 53:5 " కానీ ఆయన మన తిరుగుబాటు చేష్టల వలన గాయపడ్డాడు. మన పాపాలను బట్టి ఆయన్ని నలగగొట్టడం జరిగింది. మనకు శాంతి కలిగించే శిక్ష ఆయనమీద పడింది. ఆయన పొందిన గాయాల వలన మనం బాగుపడ్డాం."

10

## దుర్మార్గుడు రక్షించబడుట

**సిలువ మీద దొంగ : లూకా.23:32-33, 39-43**

రోమా పత్రిక 10:11 "ఆయనలో నమ్మకం ఉంచిన వారెవరూ సిగ్గుపడరు" అని దేవుని వాక్కు చెబుతున్నది.

11

## చెడు దినము శాశ్వతమైన మంచిరోజుగా మారుతుంది.

**యేసు పునరుత్థానం : మత్తయి.27:57-61, 28:1-10, లూకా.24:36-48.**

హెబ్రీ పత్రిక 11:1 " విశ్వాసం అంటే ఒక వ్యక్తి నమ్మకంగా ఎదురు చూసే వాటిని గూర్చిన నిశ్చయత. కంటికి కనిపించని వాటి ఉనికి గూర్చిన నమ్మకం."

12

## విచిత్రమైన విశ్వాసి

**సౌలు విశ్వసించుట : అపొ.కార్య.9:1-20**

అపొస్తలుల కార్యములు 1:8 "అయితే పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తి పొందుతారు. కాబట్టి, మీరు యెరూషలేములో, యూదయ సమరయ దేశాల్లో, ప్రపంచమంతటా నాకు సాక్షులుగా ఉంటారు అన్నాడు.

13

## నేను కూడా అలా కాగలనా?

**పేతురు రక్షణ సువార్తను ప్రకటించాడు : అపొ.కార్య. 2:14, 36-40**

యోహాను 3:16 " "దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు. అందుకే ఆయన తన ఏకైక కుమారుణ్ణి ఈ లోకానికి ఇచ్చాడు. తద్వారా ఆయనలో విశ్వాసం ఉంచే ప్రతి వాడూ నశించకుండా నిత్యజీవం పొందుతాడు."

# చేతి పుస్తకమును ఎలా ఉపయోగించాలి?

## నాటిక (భాగము 1)




ప్రతియొక్క నాటికలో సరియైన సమయానికి "న్యాయపు బృందం" యేసు జీవితము యొక్క భాగాన్ని చూచుటకు వెళ్తారు, ఆ బృందములోనివారు అక్కడ చెప్పే పాఠమును నేర్చుకొని, వారి ఆధునిక జీవితాలకు అన్వయించుకుంటారు. ముఖ్య పాఠమును చెప్పకముందు నాటికలోని ప్రతియొక్క భాగమును వ్రాయడము జరిగింది. ఆ నాటికలో పాత్రలను పోషించినవారు తిరిగి వచ్చి, వారు నేర్చుకొనిన వాటిని వారి జీవితాలకు అన్వయించుకొంటారు.

నాటికలన్ని 3 నటులకు తయారు చేయబడింది : నాయకుడు, పరిశోధకుడు (పరిశోధకురాలు) మరియు ప్రతినిధి. ఇతర పాత్రలైన మెకానిక్ (పరికరకర్త) మరియు సాంకేతిక నిపుణుడు అనువారు అదనంగా ఉంటారు. మీకు అవసరమైతే పెట్టుకోండి.

## ముఖ్య పాఠం

నాటికను ఆరంభించిన తరువాత ముఖ్య పాఠమునకు రావడం జరుగుతుంది. బైబిలు కథలను పాఠములో సంపూర్ణముగా వ్రాయలేనందున దయచేసి బైబిలు నుండి కథను చదవడం మరిచిపోవద్దు.

## నాటిక (భాగము 2)

ముఖ్య పాఠం అయిన తరువాత, నాటికలోని రెండవ భాగమును సంపూర్తి చేసుకొనండి, బృందము వారు నేర్చుకొనినవాటితో సమస్యను పరిష్కరిస్తారు. (మా యూ ట్యూబ్ చానెల్.ను చూడండి, ఉదాహరణను కూడా చూడండి)

యూ ట్యూబ్ లింక్ : https://www.youtube.com/watch?v=29oPA594_1s

## న్యాయం

విద్యార్థుల పుస్తకాలలో ఉన్నటువంటి వినోదపు ప్రశ్నలను పరిష్కరించుకుంటూ, చక్కని అల్పాహారమును తింటూ ముఖ్య పాఠముతోపాటు ఈ చిన్న విభాగమును పరికించండి.

## జీవిత చరిత్ర

జీవిత చరిత్ర అనే ఈ విభాగము పిల్లలకు అనేక విధములైన పనులను గూర్చి నేర్పుతుంది మరియు సంఘకాపరి, న్యాయవాది, శాస్త్రవేత్త, మరియు పోలీస్ అనువారు సమాజానికి ఎలా ఉపయోగపడుతారో తెలియజేస్తుంది. కొంతమంది తమకున్న స్థాన మానాలను దుర్వినియోగం చేసుకొనిన కారణాన ఈ విభాగములో కొన్ని వృత్తుల అనేక దేశాలలో విభిన్న దృష్టితో చూపించబడ్డాయి. ఒక వ్యక్తి తాను ఉన్నటువంటి అధికారములో ఎలా ఉండాలో లేక ఆ స్థానములో యేసు ఉంటె ఏమి చేసేవాడో పిల్లలకు బోధించడానికి ఇది మంచి అవకాశం. మీ తరగతిలోనున్న పిల్లలు పెద్దలైన తరువాత ఆ అధికారములోనికి వచ్చి, తమకున్న అధికారమును దుర్వినియోగపరచుకొనకుండ ప్రజలకు మంచి పనులు చేస్తారేమో, ఎవరికి తెలుసు? పిల్లలు నివసిస్తున్న దేశములోను లేక వారున్న ప్రజల మధ్యలో యేసు కొరకు గొప్ప వెలుగును ప్రసరిస్తారు.
ఆరంభములో ఒక చిన్న ఆటను ఆడుట ద్వారా దీనిని ఇంకా వినోదంగా మార్చివేయండి. ఏదైనా ఒక వృత్తిని నటించి చూపించండి, ఆ వృత్తి పేరు ఏమిటో పిల్లలకు చెప్పకముందు వారినే ఆ వృత్తిని గ్రహించనివ్వండి.

## కంఠత వాక్యం

ప్రతి యొక్క కంఠత వాక్యము దానికి సంబంధించిన పాఠానికి అన్వయించబడుతుంది. కంఠత చేయడానికి ఏదైనా ఆటను గానీ లేక ఏదైనా చర్యను గానీ చేసినట్లయితే ఇంకా వినోదాత్మకముగా ఉంటుంది. "కంఠత వాక్యపు ఆటలు" ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవాలని మేము సిఫారసు చేస్తున్నాము.

కంఠత వాక్యపు ఆటలను డౌన్లోడ్ చేసుకోవడానికి ఇక్కడ లింకు ఇవ్వబడింది: http://www.childrenareimportant.com/myCMU/series/series-memory-verse-games.php

## విద్యార్థుల పుస్తకాలు

విద్యార్థులు పుస్తకాలలో వినోదాత్మకమైన పజిల్లను పరిష్కరించాలని ఇష్టపడుతారు. పదాలను వెదకడం మరియు చిత్రాలకు రంగులు అద్దడం ద్వారా ప్రతి పాఠమును మరి ఎక్కువగా అర్థం సహాయము చేయడానికి సహాయ పడుతుంది. విలువ, మానవత్వం, న్యాయములాంటి పదాలను కనుగొనండి అనేదానినుండి పదాలను ఎన్నిక చేసుకొని చర్చించండి. ఆ పదాలు పిల్లలకు ఎలా అర్థమయ్యాయో పిల్లలనే అడిగి తెలుసుకొనండి.

### కాలానుక్రమము

ప్రారంభం

* సుస్వాగతం
* పాట

నాటిక మరియు పాఠం

* నాటిక - భాగం 1
* పాఠం
* నాటిక – భాగం 2

చర్యలు

ఇతర చర్యలను చేసుకుంటూ అంటే విద్యార్థి పుస్తకములో వాటిని చూసుకుంటూ లేక అల్పాహారమును తింటూ జీవిత చరిత్రను మరియు న్యాయము అనే విభాగమును కూడా చేయండి.

* కంఠత వాక్యం
* విద్యార్థి పుస్తకాలు
* ప్రశ్నలు మరియు జవాబులు (పెద్ద విద్యార్థులు)
* ఆట (వీలైతే)

ముగింపు

* ఇంటి పని
* సహాయపడే కార్డులు

## ప్రశ్నలు మరియు జవాబులు (పెద్ద విద్యార్థులు)

పెద్ద విద్యార్థుల ప్రపంచములోని జీవితము చాలా క్లిష్టంగా ఉంటుంది. అనేకమైన క్లిష్ట సమస్యలకు జవాబులను ఎవరో ఒకరు ఇస్తూ ఉన్నట్లయితే మనకు ఇష్టమవ్వదా? అయితే కొన్నిసార్లు అలా జరగదు గనుక సాధ్యమైనంతవరకు మనం మన స్వంత ఆలోచనలతో నిర్ణయాలను తీసుకుంటూ ఉంటాం. పెద్ద విద్యార్థులు యౌవ్వనములోనికి చేరుకుంటున్నారు కూడా. మనం సండే స్కూలులో ప్రతి విధమైన సులువు ప్రశ్నలకు "సరియైన జవాబులను" చెబుతూ, కష్టమైన ప్రశ్నలను ప్రక్కకు పెట్టినట్లయితే, వారంతటికి వారే బైబిలు జవాబులను కనుగొనుటకు మరియు వాటి ద్వారా ఆలోచించుటకు కష్టమన్నట్లుగా

వారిని తర్ఫీదులేనివారివలే వదిలేస్తున్నారు. ఇలా చేయడం ద్వారా వారిని తికమకలో పడేస్తున్నారు మరియు వారు కష్టమైన ప్రశ్నలను ఎదుర్కొనినపుడు చేతకానివారలనుగా చేస్తున్నారు మరియు వారు తమ కాలేజులోని తమ బాసులనుండి, తమ ఉపాధ్యాయులనుండి జవాబులను వినుటకు వదిలేస్తున్నారు. ఇలా చేయకుండా, పెద్ద విద్యార్థులు క్లిష్టమైనవాటిని ఆలోచించుటకు నేర్చుకోవడానికి ఈ విభాగాన్ని ఉపయోగించుకొనండి. పెద్ద విద్యార్థుల మధ్యలో చర్చను ఆరంభించండి. వారికి "సరియైన జవాబును" ఇవ్వకండి, అయితే వారంతటికి వారే ఒక మంచి ముగింపుకు రావడానికి వారికి చక్కగా సహాయము చేయండి. ఉపాధ్యాయుల కొరకు ఒక మార్గదర్శినిగా ఇటువంటి క్లిష్టమైన ప్రశ్నలకు మేము కొన్ని జవాబులను ఇచ్చాము.

## ఆట

విద్యార్థులతో ఆట ఆడండి! పిల్లలకు ఆటలంటే చాలా ప్రాముఖ్యము, సామాజిక నైపుణ్యతలను వృద్ధి చేసుకోవడానికి వారికి సహాయము చేయండి. ఇవన్ని ప్రక్కకు పెడితే, ఆటలు అనేవి చాలా వినోదంగా ఉంటాయి! మీ వినోదాత్మక తరగతికి వారు తమ స్నేహితులను ఆహ్వానించినప్పుడు యేసును గూర్చి వినునట్లుగా పిల్లలను ప్రోత్సహించడానికి ఇది ఒక గొప్ప ఉపకరణం.

## ఇంటి పని

మనం కేవలం వాక్యమును విని, ఆ వాక్య ప్రకారంగా జీవించకపోయినట్లయితే అది మనకు మంచిది కాదని లేఖనాలు మనకు చెబుతున్నాయి (యాకోబు.1:22-25). పిల్లలు నేర్చుకొనినవాటిని తమ దైనందిన జీవితములో దేవుని వాక్యమును అనుకరించునట్లు పిల్లలను తర్ఫీదు చేయండి. గత వారములో పిల్లలకు ఇచ్చిన ఇంటి పనిని చేసినవారిని అభినందించుటకు సమయము తీసుకొనండి, వారికి ఏదైనా తినుబండారమును ఇచ్చి లేక ఏదైనా చిన్న బహుమానమును ఇచ్చి ప్రోత్సహించండి.

## కార్డులు

పిల్లలు హాజరైనందుకు వారికి బహుమానముగా ఇచ్చుటకు ఈ కార్డులను ఉపయోగించండి. ప్రతి కార్డు మీద వినోదాత్మకముగా డిజైన చేసి, ముందు వెనుక భాగములో కంఠత వాక్యములు వ్రాయబడియుంటాయి.



## 4000 వేల మందికి ఆహారము పెట్టుట : మత్తయి 15:29-38

### నాటిక (భాగము 1)

ఈ వారము ప్రతిరోజు వీధిలో చాలా బక్కగా, ఆకలితో కనిపిస్తూ, కొంచెం అశుభ్రంగా కనిపించే ఒక వ్యక్తిని పరిశోధకురాలు చూస్తుంది. ఆమె ఆ వ్యక్తిని గూర్చి మరియు ఆ వారమంతా ఆ వ్యక్తి కొరకు ఆమె ఎలా ప్రార్థన చేసింది అనే దానిని గూర్చి తన ఇతర బృంద సభ్యులైన నాయకునికి మరియు ప్రతినిధికి తెలియజేస్తుంది. ఇది చాలా మంచి ఆలోచన అని వారు అనుకుంటారు. వారు టైం మిషన్.లోనికి (కాల యంత్రములోనికి) ప్రవేశిస్తారు. వీలైతే వారు టైం మిషన్.ను బాగా కదలిస్తారు, అప్పుడు పాఠములో భాగంగానే వెనకటి కాలానికి మిషన్ వెళ్ళేటప్పుడు మిషన్ వెళ్ళే శబ్దాలను చేస్తారు.

### పాఠం

ఒక గొప్ప జన సమూహములు యేసు వెంబండించి, ఆయన బోధలు వినేవారు. వారు యేసు మాటలు వినాలని మరియు ఆయన చేసే అద్భుతాలను చూడాలని ఎంతో ఆసక్తి కలిగియుండెవారు. ఆయన చేసే కార్యాములను చూస్తూ ఆకలి లేనంతగా, వారు ఏమీ తినకుండనంతగా ఉండిపోయేవారు. యేసు వారిపట్ల కనికరమును కలిగియుండేవాడు.

మత్తయి.15:29-38

ఆయన హృదయములో కనికరమును కలిగియున్నంత మాత్రాన ప్రజలలోని ఆకలిని తీర్చలేదు. యేసు కలిగియున్న ఆ భావాన్ని క్రియలలోనికి మార్చివేశాడు, ఒక గొప్ప అద్భుతమును చేశాడు, కొన్ని చేపలతోను మరియు ఏడు రొట్టేలతో 4000 మందికి భోజనం పెట్టాడు. ప్రతియొక్కరూ తిని తృప్తి పొందారు! ప్రజలు తినగలిగినంత భోజనమును దయచేశాడు, ఆయన కావలసినదానికంటే ఎక్కువగానే అందించాడు.

మీ హృదయమునందు కనికరపడే విధంగా చేసే ప్రజలు మీకు తెలుసా? మీకంటే తక్కువ స్థితిని కలిగియున్న ప్రజలు లేక ఒత్తిడికి లోనైన ప్రజలు ఉన్నారా? యేసువలె నిజమైన కనికరమును కలిగియుంటే, అది క్రియా రూపములోనికి నడిపిస్తుంది. మీరు వెళ్లి ఏదైనా క్రియా రూపములో చేయండి!

ప్రపంచములోని అనేకమైన సమస్యలు చాలా పెద్దవి కాబట్టి “వాటి విషయములో నేను ఏమీ చేయలేనని” మనం ఆలోచిస్తాం. అయితే మనం ఎల్లప్పుడు మనకు సహాయము చేయడానికి ఒక వ్యక్తిని కనుగొంటాము. వారికి సహాయము చేయుట ద్వారా యేసు మనకు ఇచ్చే కొంత ప్రేమను వారికి ఇవ్వడములో ఇదంతయు నెరవేర్చబడుతుంది.

## కంఠత వాక్యము


యాకోబు 2:15-16 ఒక సోదరునికి గాని, సోదరికి గాని కట్టుకోడానికి బట్టలు, ఆ రోజు తినడానికి భోజనం అవసరం అయితే, 16మీలో ఒకడు అలాటి వారితో, "శాంతిగా వెళ్ళు, వెచ్చగా ఉండు, తృప్తిగా తిను" అని చెబితే ఏం ప్రయోజనం?"

## నాటిక (భాగము 2)

ముఖ్య పాఠమైన తరువాత బృందమంతయు ప్రస్తుత సమయానికి వెనుదిరిగి వచ్చి, టైం మిషనులోనుండి బయటకి వస్తారు. అనేకమంది ప్రజల కొరకు రొట్టెను మరియు చేపను యేసు ఎలా పంచి పెట్టాడని వారందరు ఆశ్చర్యపోయారు. అక్కడక్కడ పడిన కొన్ని ముక్కలను తినడానికి కూడా వారికి అవకాశం ఉన్నింది (వారింతకు మునుపు అలాంటి కార్యాలు చూడనందున వారు ఆ సమయాన్ని విరమించుకొనలేకపోవుచున్నారు). యేసు ప్రజల విషయమై కనికరపడి, ఆకలిగొనిన ప్రజల విషయమై కేవలం ప్రార్థన చేయలేదు గానీ ఆయన వారికి కావలసిన ఆహారమును కూడా ఇచ్చాడు. ఆమె ప్రతిరోజు వీధిలో చూస్తున్న ఆ వ్యక్తికొరకు ఏమైనా చేయాలని గ్రహిస్తుంది. ఇంటి నుండి ఏదైనా ఆహారము తీసుకురావడమో లేక ఆ వ్యక్తిని దగ్గరలోని ఒక సంస్థకు పరిచయం చేయడమో, అలాగే ఆ వ్యక్తి కొరకు ప్రార్థన చేయడమును గూర్చి వారు ఆలోచిస్తారు.

## న్యాయము

యేసు నిజంగా ప్రజలను పట్టించుకున్నాడు. ఆకలిగొనిన ప్రజలపట్ల ఆయన కనికరమును కలిగియున్నాడు మరియు వారి ఆకలిని తీర్చాడు. మనము ఎల్లప్పుడూ ఇతరులపట్ల ధారళ గుణాన్ని కలిగియుండాలి మరియు వారికి సహాయమును కూడా చేయాలి.



## జీవిత చరిత్ర (యజమాని)

అందరు కలిగియున్న అనేకమైన పనులను, గురి గమ్యాలను సంపూర్తి చేయుటకు పనిచేసే బృందమును నడిపించుతాకు మరియు సంస్థలో అప్పగించబడిన బాధ్యతను చూచుకోనువాడే యజమాని. రాజులనుండి సంగీత దర్శకులు, పరిపాలకులు మరియు పర్యవేక్షణాదికారుల వరకు ఈ విషయమై బైబిలు గ్రంథములో అనేకమైన ఉదాహరణలు ఉన్నాయి.

బాధ్యతలు : యజమాని తప్పకుండ సంస్థ యొక్క పనులను అర్థము చేసుకోవాలి, ఆ పనులను సంపూర్తి చేసే దిశగా తన బృందమును నడిపించువాడైయుండాలి. యజమాని యొక్క ముఖ్య కర్తవ్యము ఏమనగా ప్రతియొక్కరు సావధానముగా పనిచేయునట్లుగా చూచుకోవడమే మరియు ఇవ్వబడిన పనులను సాధించుటలో ఎటువంటి ఆటంకము లేకుండా నడిపించుకోవడమే. యజమాని యొక్క కర్తవ్యము ఏమనగా ఆ సంస్థ యొక్క పేరు ప్రతిష్టలను కాపాడటమే; వ్యాపారము పాడవకుండ భద్రపరచుకోవడమే.

సదవకాశాలు : ఒక యజమాని దాసుడైన నాయకుడిగా ఎలా ఉండాలో మన గొప్ప రాజైన యేసు నుండి నేర్చుకోవచ్చు.

ఒక గొప్ప యజమాని తన ఉద్యోగస్థులపైన పెత్తనం చేయడం కాదు గానీ వారికి సేవ చేస్తాడు. ఉద్యోగస్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో తలాంతులను వృద్ధి చేయడానికి మరియు ఇతరుల ఎదుట వారి సహకారాన్ని మరియు మంచి పనులను మెచ్చు కోవడానికి మరియు తమ ఉద్యోగస్థులు కలిగియున్న కలలను సాకారం చేసుకోవడానికి మంచి ఆలోచనలు ఇచ్చుటకు యజమాని ఒక అద్భుతమైన అవకాశాన్ని కలిగియుంటాడు.

ఓటమీ వైపుకు నడిపించే మార్గాలనుండి తన బృందాన్ని కాపాడుకోవడానికి సహాయక సేవకుడు పని చేస్తాడు మరియు నాటిక ద్వారా, ఇతరులకు మంచి చేయుటకు తీసుకునే కొన్ని నిర్ణయాల ద్వారా ఉద్యోగులకు మార్గ నిర్దేశనము చేస్తూ ఉంటాడు. యజమాని తన ఉద్యోగులకు ఉపకరణాలను, తర్ఫీదును మరియు పనులను బాగుగా చేయుటకు ప్రేరణను అందిస్తుంటాడు. అలాగే క్రొత్త క్రొత్త తలాంతులను వృద్ధి చేసుకొనుటకు అవకాశాలను సద్వినియోగం చేస్తూ ఉంటాడు. అంత మాత్రమె కాకుండా, ఎల్లప్పుడూ తన ఉద్యోగస్తులలో స్వాభావికమైన తలాంతుల కొరకు ఎదురు చూస్తూ ఉంటాడు, తమ స్వంత సామర్థ్యములను మెరుగు పరచుకోవాలని ప్రోత్సహిస్తుంటాడు.

## ప్రశ్నలు మరియు జవాబులు

1. కొన్నిమార్లు నేను దేవుని విషయాలతో ఎందుకో అనుకూలంగా ఉండలేకపోవుచున్నాను?

అనేకమార్లు మనలను సంతోష పెట్టడానికి మన స్నేహితులు ఉంటారు, వారి సహకారము లేకుండా లేక వారి ఆమోదం లేకుండా మనం ఏమీ చేయాలన్న ఇబ్బందిగా పడుతూ ఉంటాము. 2 తిమోతి.2:15 వచనములో దేవుని వాక్యము మనకు బోధిస్తున్నదానిని జ్ఞాపకము చేసుకొనండి (గట్టిగా చదవండి), మీ స్నేహితులకు బదులుగా దేవుని ఆమోద అనుభవమును మీరు పొందడానికి మీరు ఆరంభిస్తే ఎంతో బాగుంటుంది, మరియు మీరు వాక్యమును ఎక్కువగా చదవండి, దానిని ఎక్కువగా అనుకరించండి. భవిష్యత్తులో ఆ వాక్యము మీకు ఎంతో సహాయము చేస్తుంది. మన ధోరణిలో కూడా మార్పు తీసుకొని వస్తుంది.

2. మీ పైన ఉన్నటువంటి అధికారులుపట్ల, తల్లిదండ్రులపట్ల మీరు ఎలా కనికరమును చూపిస్తారు?

మనం మన తల్లిదండ్రులకు లోబడితే దేవుడు మనలను ఎక్కువగా మెచ్చుకుంటాడు, ఇది వాగ్దానమును కలిగిన మొట్ట మొదటి ఆజ్ఞ. మీ తల్లిదండ్రులపట్ల తప్పుడు ధోరణిని మీరు మార్చుకోవాలనుకుంటే, అలా ఎందుకు నడుచుకుంటున్నానని ఒకమారు ఆలోచించండి, నేను ఇతరులపట్ల చూపించే కనికరమును నా తల్లిదండ్రులపట్ల ఎందుకు చూపించలేకపోవుచున్నాను? తగ్గింపు స్వభావముతో మార్చుకోవాలసేది వ్యక్తిగత నిర్ణయం, మనలో ఏ విషయాల్లో మార్పు లేదో ఆ విషయాలను దేవునికి అప్పగించుకుంటే, మనం మార్చుకోగలం మరియు మనం పంచుకునే సమయాన్ని మరిఎక్కువుగా పంచుకోగలం.

## పద వినోద జవాబులు

### పదాలను కనిపెటట్ండి


| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆ | హా | రం | ఇ | వ్వ | డం | జ | ము | ర్య | కా | త | ద్భు | అ |
| ఆ | క | స | జ | ఆ | స | అ | ఆ | అ | స | స | జ | ద్భు |
| జ | రు | లి | భా | క | ప్రే | మ | క | జ | మ | ఆ | క | త |
| ము | ణ | ఆ | త్రో | అ | భా | త్రో | అ | త్రో | స్య | జ | అ | కా |
| త్స | త్రో | జ | క | త్రో | భా | క | స | క | లు | ఆ | త్రో | ర్య |
| త్వం | ఆ | యే | భా | జ | స | వ | జ | భా | అ | క | జ | ము |
| అ | క | సు | ఆ | త్రో | అ | క | న | త్రో | జ | రొ | ట్టె | లు |
| జ | ఆ | క | జ | క | స | జ | భా | లు | క | ఆ | అ | జ |
| త్రో | క్క | బ | డి | న | వా | రు | త్రో | స | అ | స | హా | యం |
| ఆ | అ | జ | క | అ | జ | స | క | భా | జ | ఆ | క | అ |
| జ | జ | న | స | మూ | హం | ఆ | జ | అ | చే | ప | లు | జ |

క్రింద ఇవ్వబడిన పాదములను ఉపయోగించి వాక్యములను పూర్తి చేయండి.
ఉపయోగించని పదములకు □ గురుతు వేయండి.

4000 రొట్టె బండలు ఆహారము ఇచ్చాడు జాలి

కోపం చేప సమయం జనసమూహం 100


నాకు తెలియలేదు....
ఒక గొప్ప ___జనసమూహం___ యేసును వెంబడించింది.
ఏడూ ___4000___ మరియు కొన్ని ___రొట్టె___ చేప
యేసు ___చేప రొట్టె___ మందికి ఆహారం ఇచ్చాడు.
యేసు ప్రజల మీద ___జాలి___ పడి వారికి ___ఆహారము ఇచ్చాడు___.



## ఆట

***మీ దేహముతో శుభములు తెలియజేయండి.***

పిల్లలందరూ రెండు వృత్తాలుగా నిలవాలని ఉపాధ్యాయులు ఆహ్వానిస్తారు, ఈ పిల్లలు ఒక వృత్తములో ఎంత మంది నిలుచుంటారో రెండో వృత్తములో కూడా అంతే మంది నిలుచుంటారు. ఆ రెండు వృత్తాలు నిలుచున్న పిల్లలు ఎదురు బదురుగా నిలవాలని చెబుతారు. నిలుచున్న పిల్లలు ఒకర్నొకరు చేతులు ఊపుతూ పలకరించుకోవాలని, వాళ్ళ పేర్లను చెప్పుకొని పరిచయం చేసుకోవాలని, వారికి నచ్చినవి, నచ్చని వాటిని చెప్పుకోవాలని తెలియజేయండి. రెండు వృత్తాలలో నిలుచున్న పిల్లలు విరుద్ధ దిశగా తిరగే విధంగా ఉపాధ్యాయులు సైగ చేయాలి, సైగ ఆపేలోపు పిల్లలు ఒకరి ఎదురుగా ఒకరు నిలబడి ఉండాలి. అప్పుడు ఆ పిల్లలు హై-ఫైవ్ చేసుకోవాలని పిల్లలకు చెప్పాలి. అప్పుడు వారు తమ పేర్లను ఒకర్నొకరు చెప్పుకొని, ఏదైనా ప్రశ్నలు ఉంటె ఒకర్నొకరు అడగాలి. ఉదాహరణకి, వారములో శనివారము రోజున మీరు ఏమి చేశారు? కూడికను గూర్చి మీరు ఎక్కువగా ఇష్టపడేది ఏమిటి? ఇలా చిన్న చిన్న ప్రశ్నలను పిల్లలు ఒకర్నొకరు అడగవచ్చు. ఆ తరువాత వారు ఇప్పుడు వారి కాళ్ళతో హలో చెబుతారు, ఆ తరువాత వారు మోచేతులతో, భుజాలతో, మొదలగు వాటితో పలకరించుకుంటారు.



## ఇంటి పని (హోమ్ వర్క్)




అవసరతలో ఉన్నటువంటి మీ స్కూలు ఫ్రెండునైనా లేక మీ పొరుగు వ్యక్తినైనా ఎన్నుకోండి. ఒకవేళ మీకు ఏమి చేయాలనీ తెలియకపోతే, మీ ఫ్రెండు కొరకు మరియు వారి ఇంటివారందరికీ సరిపడా పళ్ళనైనా, తినడానికి ఏదైనా తీసుకురావడానికి మీ తల్లిదండ్రుల సహాయమును తీసుకోండి. ఇంకా ఎక్కువ పంచడానికి మీ వద్ద అదనంగా ఆహారాన్ని ఎక్కువగా పెట్టుకొని వెళ్ళండి. మీ స్కూలులో నేలను ఊడ్చి, తుడిచే వ్యక్తిపట్ల కూడా మీరు ఏదైనా సహాయము చేయవచ్చని కూడా జ్ఞాపకం చేసుకొనండి.

# అందరికి అందుబాటులో ఉండండి

02

## బావి వద్ద స్త్రీ : యోహాను.4:4-15



### నాటిక (భాగము 1)

పరిశోధకురాలు (పరిశోధకుడు) పట్టణములో ఎవరో ఒకరిని కలిశారు. ఈ సారి ఆ క్రొత్త స్నేహితురాలు ఎటువంటి ఆలోచనలు పంచుకున్నదో ఆమె తన బృందముతో పంచుకుంటుంది. ఆమె తన స్నేహితురాలిపట్ల పట్టించుకున్నది అంత ప్రభావితం చూపలేదు గానీ అయితే అది అంత ప్రాముఖ్యమేమి కాదు, తన స్నేహితురాలీని కొంచెం బాధపరిచింది. వ్యక్తిగత శుభ్రతను ఎలా కలిగియుండాలానే ఒక క్రొత్త విభిన్నమైన ఆలోచనను తన క్రొత్త స్నేహితురాలు కలిగియున్నది. తన స్నేహితురాలుతో యేసును గూర్చి పంచుకోవాలని ఇష్టపడియున్నది గానీ ఎలా పంచుకోవాలో అర్థం కాలేదు. యేసుకు విభిన్నంగా కనిపించే ఒక వ్యక్తితో ఆయన ఎలాంటి సంభాషణలు జరిగించాడో చూడటానికి వారు ఆ కాలానికి వెళ్ళారు.

### పాఠం

యూదులు మరియు సమరయులు శత్రువులుగా ఉండేవారు, వీరు ఇరువురు ఇష్టపడేవాటికంటే అన్నీ ఒకే విధంగా కలిగి ఉండేవారు. వీరు ఒకే పితరులకు సంబంధించినవారే మరియు వీరు పరిశుద్ధ గ్రంథములోని కనీసం 5 పుస్తకాలను నమ్ముతారు! ఇవన్నీ ప్రక్కకు పెడితే, వారందరూ దేవునిచేత సృష్టించబడియున్నారు! అయితే వారందరు కలిసి రాలేదు, ప్రజలు అలా కలిసి ఉండకూడదని చెప్పినందున అలా కలిసి ఉండలేదేమో. అలా ఎందుకు జరిగిందో మనకు ఖచ్చితంగా తెలియదు. దురభిమానాలు ఇలాగే పని చేస్తాయి.

అయితే యేసు ప్రతియొక్కరిని ప్రేమిస్తున్నాడు మరియు సమరయ స్త్రీతో మాట్లాడుటకు భయపడలేదు. ఇలా ఒక స్త్రీతో మాట్లాడితే ఇతరులు ఏమనుకుంటారని కూడా పట్టించుకోలేదు.

యోహాను.4:4-15

ఈ కథ భౌతికమైన నీళ్ళను గూర్చి కాదు. ఈ కథలో యేసు అడిగిన నీళ్ళను ఆయన పొందనే లేదు. ఆయన పొందియుండవచ్చు కూడా, అయితే అది కథకు అంత ప్రాముఖ్యము కాదు. యేసు ఆ స్త్రీకి ఇచ్చే "జీవ జలము" చాలా ప్రాముఖ్యము. యేసు రక్షణను గూర్చి మరియు యేసుతో మనం కలిగియుండె తృప్తికరమైన జీవితమును గూర్చి మాట్లాడుచున్నాడు. ఈ నీళ్ళను ఆయన ప్రతియొక్కరికి ఇచ్చుచున్నాడు. మీకు అటువంటి జీవితము కావాలా? మీరు

ఇక ఎన్నడు దాహంతో ఉండకూడదని మరియు ఇంకా ఎక్కువ కావాలనే వాటినుండి స్వాతంత్ర్యము పొందాలని ఇష్టపడుచున్నారా? మీరు ఎవరైనప్పటికి, యేసు మీకు ఈ జీవ జలమును ఇచ్చుచున్నాడు!!!

## కంఠత వాక్యం

రోమా పత్రిక *12:16* "ఒకరిపట్ల ఒకరు ఏక మనసు కలిగి ఉండండి. గొప్పవాటి గురించి ఆలోచించవద్దు. దీనులతో సహవాసం చెయ్యండి. మిమ్మల్ని మీరు తెలివైన వారని అనుకోవద్దు."

## నాటిక (భాగం 2)

వారు తిరిగి వచ్చినప్పుడు, యేసు ఆ స్త్రీతో ఎలా మాట్లాడియున్నాడో, ఆ తరువాత ఆ స్త్రీ తన  గ్రామాన్ని యేసు వద్దకు ఎలా నడిపించిందో అనే విషయాలను గూర్చి మరియు వారు చూచిన వాటిని గూర్చి వారు అత్యుత్సాహంతో మాట్లాడుకుంటారు. యేసు క్రీస్తు జీవ జలమును ప్రతియొక్కరికి ఉచితముగా ఇస్తున్నాడని వారు అర్థం చేసుకున్నారు. ఎటువంటి ప్రజలకైన లేక ఎటువంటి ఊరినుండి వచ్చినవారికైనా జీవ జలమును ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాడు. పరిశోధకురాలు యేసును గూర్చి తన క్రొత్త స్నేహితురాలితో పంచుకోగలిగిన మరియు ఇతర ప్రణాళికలను చేయగల ధైర్యమును పొందుకున్నది.

## న్యాయము

లోకము వెలివేసిన ప్రజలతో సంభాషించడానికి యేసు భయపడలేదు. యేసువలె ఉండండి, సమాజములో తక్కువ స్థాయి కలిగిన ప్రజలని ముద్రించబడిన ప్రజలతో ప్రజలతో మాట్లాడుటకు ఇష్టపడండి.

## జీవిత చరిత్ర (ఇల్లాలు)

ఇంటి పనులన్నీ చేసుకుంటూ ఇంటిలో ఉండే యజమానురాలిని ఇల్లాలు అని అంటారు. ఇంటిలో ప్రతిరోజు జరగవలసిన పనులన్నిటిని జరిగించుటకు పర్యవేక్షణ చేసే వ్యక్తిని గూర్చి ఈ భాగము మాట్లాడును. బాధ్యతలు : ఇంటిని శుభ్రపరచుకోవడం, బట్టలను ఉతుకుకోవడం, వంట చేయడం మరియు అంగళ్ళకు వెళ్లి కొనుగోలు చేయడం మరియు వారికి పిల్లలు ఉన్నట్లయితే, వారిని బాగుగా చూసుకోవడం, ఎన్నో పనుల మధ్య వారి చదువులలో సహాయము చేయడం ఇల్లాలు చేసే పనులు.



ఇన్ని పనులు ఉన్నప్పటికినీ, ఆమె చేసే పనులకు జీతము ఉండదు, ఈ పనులు కాకుండా ఇంటి బయటకు వెళ్లి ఉద్యోగము చేస్తే తప్ప జీతము రాదు.

అవకాశాలు : ఇంటిలో ఉండే స్త్రీ తన పిల్లలతో అనేకమైన విషయాలను జరిగించవచ్చు, వారిలో అనేకమైన సామర్థ్యములను నింపవచ్చు; వారికి దేవుని వాక్యమును బోధించి, అనేకమైన విలువలు, నీతి సూత్రాలను భోధించి అర్థము చేయించవచ్చును. మరుగుపడిన అలాంటి జీవితాలన్నిటిని ప్రభావితం చేయడానికి ఇదొక గొప్ప సదవకాశం. స్త్రీ పురుషుల ఎదుట, దేవుడు మనకిచ్చిన సామర్థ్యములనుబట్టి ఇంటిలో అనేకమైన విభిన్న పనులను చేయగల మొదటి ప్రజలమని మనము ప్రస్తుతం అర్థం చేసుకొనవలసిన అవసరత ఉన్నది. మనం మనలను నమ్మి, మన జీవితాల కొరకు దేవుడు ఉంచిన ఉద్దేశాలను నెరవేరునట్లు బ్రతకడమే.

## ప్రశ్నలు మరియు జవాబులు

1. నేను ఇష్టపడని ప్రజలతో మంచి సంబంధాలను ఎలా కలిగియుండగలను?

ఇది కష్ట సాధ్యమని మనం ఆలోచించినప్పటికి, మనం ఇష్టపడని ప్రజలతో సహవాసం చేయడం కష్టమనిపించినప్పటికి ఇది అంత కష్టమేమి కాదు. అనేకమార్లు, మన స్నేహితులు వారిని ఇష్టపడినందున మనము కూడా ఇష్టపడము, అయితే మనము ఆ వ్యక్తిని గూర్చి తెలుసుకోవడానికి ప్రయత్నము కూడా చేయము. మీరు ఇలాంటి పరిస్థితిలో విభిన్నతను కలిగించుటకు మంచి అవకాశము.

2. పేరు ప్రఖ్యాతలు కలిగియుండని వ్యక్తితో నేను సహవాసం చేస్తేనేమి?

చరిత్రలో సమరయ స్త్రీని గూర్చి వారు మనకు చెబుతారు, ఆ స్త్రీకి పేరు లేదు. అయితే అందరికి బాగుగా తెలిసిన స్త్రీ. ఏది ఏమైనా, యేసు ప్రభువు ఆమెతో రక్షణ ప్రణాళికను పంచుకోకూడదని దాని అర్థం కాదు. ఎవరినైనా కలవడానికి ఇష్టపడనివారితో ఇది జరగవచ్చు, ఎందుకంటే ఒకరు మొదట అడుగు వేసి, వారి కలవచ్చు కదా అని చెప్పేవారు ఉంటారు, అయితే మిగిలినవారు వారిని కలవరు; మనమప్పుడు ఒక గొప్ప ఆశ్చర్యానికి గురి కావచ్చు.


3. యేసు చేసిన ప్రతిదానిని నేను చేయాలా?

సాధారణంగా, ఆయన చేసిన ప్రతి యొక్క క్రియ మనకు దిశా నిర్దేశనం చేస్తుంది, అలాగని ఆయన ఏమి చేశాడో అదే మనం చేయాలని దాని అర్థం కాదు, అయితే మన ప్రవర్తనలో నిర్ణయాలు తీసుకోవడానికి అవి ఒక సూత్రాలుగా మాత్రమె పని చేస్తాయి. క్రీస్తును పోలి పౌలు నడుచుకున్నట్లుగా మనము కూడా పౌలును అనుకరించాలని ఆయన మనలను ప్రోత్సహించుచున్నాడు (1 కోరింతి.2:3-8), అనేకమైన మాటలలో ఈ మాటను గూర్చి మనం మాట్లాడుకోవచ్చు, నేను ఫిలిప్పి.2:3-8 వచనాలను ఇష్టపడుతాను, ఎందుకంటే మనకు ఎటువంటి ప్రయోజనము లేకుండా ఇతరులకు మంచి చేయాలనే ధోరణిని కలిగియుండాలి.

## పద వినోదం జవాబులు











## ఆట

### *సంజ్ఞలు మరియు శుభాకాంక్షలు*

పిల్లలందరూ ఒక పెద్ద వృత్తంగా మారి నిలబడాలని చెప్పండి. అక్కడున పిల్లలలో ఒకరు తన పేరు చెప్పి, సంజ్ఞ చేయడమూ, ఎగరడమో, శుభాకాంక్షలు చెప్పడమో, నాట్యము చేయడమో, ఇంకా మొదలగువాటిని చేయవచ్చు. ఇలా చేసిన తరువాత దానిని అందరూ చేయాలి. ఇలా ప్రతియొక్కరు తమ పేర్లు చెప్పి, వారి సంజ్ఞలు చేసి, అందరు దానిని పాటించి ముగించాలి.






## ఇంటి పని

మీ స్కూలు గదిలో ఎవరైనా సమస్యతో ఉండే పాపనుగానీ లేక బాబునుగాని, లేక వలస వచ్చిన బాబునుగానీ లేక ఇతర మతాలకు చెందిన వ్యక్తిని గానీ కలిసి మాట్లాడండి. మీరు ప్రత్యేకముగా ఉండునట్లు పక్షపాతమును చూపించవద్దు. ఉదయాన్నే తనకు శుభములు తెలియజేయండి లేక ఆ రోజంతా ఎలా గడిచిందో అడగండి. మీరు సాహసం చేసినట్లయితే, మీ ఆహారములో కొంత భాగాన్ని పంచుకొనండి, వారు ఒకవేళ వేరే విధంగా స్పందిస్తే, ఆశ్చర్యపోకండి. దీనిని వారము మధ్యములోనే చేయండి, ఆ తరువాత మీ సండే స్కూలు ఉపాధ్యాయాలతో ఏమి జరిగిందనే దానిని గూర్చి పంచుకొనండి.

# అన్నిటికి ఇది యోగ్యమైనదే

03



శ్రీమంతుడైన యౌవ్వన పాలకుడు : మార్కు.10:17-27

## నాటిక (భాగము 1)

ప్రతినిధికి అప్పుడప్పుడు బాధించే ఒక విషయాన్ని పంచుకుంటాడు. తనకు అవకాశము దొరికినప్పుడల్లా తనకిష్టమైన విడియో గేమును ఆడుతూ ఉంటాడు. ఆ ఆట చాలా వినోదాత్మకంగా ఉన్నందున అతను ఎన్నో గంటల వరకు ఆడుతాడు, మరియు ఆ ఆటను చాలా బాగుగా ఆడే పరిస్థితికి వచ్చాడు. అంతేగాకుండా, పెద్ద పెద్ద ఆటల పోటిలలో గెలిచే పరిస్థితికి వచ్చాడు. అతని దగ్గర గెలుచుకున్న చాలా ఎక్కువ ట్రోఫీలు మరియు ప్రత్యేకమైన వస్తువులు కూడా ఉన్నాయి. వీటిలో కొన్ని చాలా అరుదుగా దొరుకుతాయి. ఆ తరువాత కొంత కాలానికి ఆ ఆట అతనిని ఎక్కువ బాదకు గురి చేసింది, ఎందుకంటే ఆ ఆటలో కొన్ని ధోరణిలు ఉన్నాయి, తన హృదయములో ఉన్నవి చెడుకు సంబంధించినవని తెలుసుకున్నాడు. అయితే ఇది ఎటువంటి హాని చేయని వినోదముగా కనిపిస్తుంది. అతను తన స్కూలులోని హోమ వర్క్ అంతయు ముగించేస్తాడు, ఇంటిపనులు కూడా ముగించేస్తాడు. అతడు తన విడిది సమయములోనే ఆడుతాడు. అతను ఏమి చేయాలనేదానిని గూర్చి బృందమంతయు కొంత తికమకకు గురైంది. వెనకటి కాలానికి వెళ్తే వారేమైనా నేర్చుకోవచ్చునెమోనని వారు నిర్ణయించుకున్నారు.

## పాఠం

మనకు దేవునికి మధ్య ఏదైనా అడ్డం వస్తే దేవునికి ఇష్టం ఉండదు. ఆయన ఒక పసివానిగా మన దగ్గరికి వచ్చేంతగా, ఆయన ఈ మన లోకములోనికి వచ్చి అనుభవించెంతగా మరియు మనము ఎక్కడ ఉంటే అక్కడ మనలని కలుసుకునెంతగా ఆయన మనలని ప్రేమించాడు.

మార్కు.10:17-27 వచనాలను చదవండి.

రక్షణ పొందడానికి నాకు అవసరమైనది ఏమిటని యేసును ఒక ధనవంతుడైన (శ్రీమంతుడైన) యౌవనస్థుడు అడిగినప్పుడు, దేవునితో తన సహవాసముకంటే ఎక్కువగా ఆ మనుష్యుడు ఎక్కువగా ధనానికే ఎక్కువ విలువ ఇవ్వడమును యేసు చూశాడు మరియు యేసు దీని ఒక్కదానిపైన తన దృష్టిని కేంద్రికరించాడు. తన ఆస్తిపాస్తులను అమ్మి, వచ్చిన ధనమంతటిని పేద ప్రజలకు ఇచ్చివేయమని యేసు తనతో చెప్పాడు. అయితే యేసు ఏదైతే అనుకున్నాడో అది నిజమే, ఆ మనుష్యుడు దానిని చేయలేకపోయాడు. దేవునితో తను కలిగియుండే వ్యక్తిగత సంబంధముకంటెను తనవద్దనున్న సంపద తనకు చాలా ప్రాముఖ్యముగా ఉన్నింది.

మీకు అతి ప్రాముఖ్యమైనది ఏమిటి? దేవునిని ప్రక్కకు పెట్టి విధంగా చేసే మీకు అతి ప్రాముఖ్యమైన విషయము ఏమిటన్నదానిని గూర్చి ఆలోచించండి. మీకు అతీ ప్రియమైన బొమ్మను లేక వస్తువును విడిచిపెట్టడానికి ఇష్టపడుతారా? లేక ఒకానొకరోజు ఆయనను వెంబండించడానికి మీ కుటుంబమును వదులుకొని, ఆయన ఏమి చేయమన్నాడో అది చేయడానికి ఇష్టపడుతారా? దేవుడు మనలోని ప్రతియొక్కరితో వ్యక్తిగత సంబంధమును కలిగియుండాలని ఇష్టపడుచున్నాడు, దేవునికి మనకు మధ్యలో ఏదైనా అడ్డం వస్తే ఆయన సహించుకోడు. డబ్బు, పేరు ప్రఖ్యాతలు, స్నేహితులు, మరియు సామాజిక స్థాయి అనేవన్నియు దేవునికి మరియు మనకు మధ్యన చాలా పెద్ద అడ్డుగోడలు. మంచివాటిని మననుండి తీసివేయాలని దేవుని ఉద్దేశ్యము కాదు గానీ ఆయనతో సదాకాలము ఉండునట్లు సమృద్ధియైన జీవితమును మనకు ఇవ్వాలన్నదే ఆయన ముఖ్య ఉద్దేశ్యము. మరియు ఆ మార్గములో మనకు కావలసిన ప్రతి అవసరత తీర్చబడుతూ ఉంటుంది.

## కంఠత వాక్యము

*మార్కు 8:35* "ఎందుకంటే తన ప్రాణాన్ని దక్కించుకోవాలని చూసేవాడు దాన్ని పోగొట్టుకుంటాడు. కాని నా కోసం, సువార్త కోసం తన ప్రాణాన్ని కోల్పోయేవాడు దాన్ని దక్కించుకుంటాడు."

## నాటిక (భాగము 2)

వారు తిరిగి వచ్చినప్పుడు, ప్రతినిధి తను ఏమి చేయాలో చాలా స్పష్టముగా నాకు తెలుసని తన బృందముతో చెబుతాడు. ఈ ఆట వినోదాత్మకముగా, బహుమానములను ఇచ్చేదిగా ఉన్నప్పటికిని, అతను ఎన్నో బహుమానముల నిధిని కలిగియున్నాడు. అయితే వాటిలో ఏదీ కూడా యేసును వెంబడించుటకంటే ఎక్కువేమి కాదు. ఒకవేళ దేవునిని ఎక్కువగా మహిమపరిచే విడియో గేమును ఆడితే ఎంత బాగుంటుంది. అయితే తప్పకుండ తనకు ఎక్కువ ఇష్టమైన విడియో గేమును ఆడటం నిలిపివేయాలి. తను ఎక్కువగా అలువాటుపడిన విడియో గేమును ఆడకుండా ఉండాలంటే, మరల మరల ఎటువంటి శోధన రాకుండా తన మొబైల్ నుండైనా లేక తను వాడే కంప్యూటర్ నుండైనా దానిని సంపూర్ణముగా తీసివేయాలి. ప్రతినిధి ఇంటికి వచ్చిన వెంటనే అలా చేయడానికి అంగీకరించి, ఆ విధంగా ఉండునట్లు నిర్ణయించుకుంటాడు.


## న్యాయము

మీకంటే తక్కువగా డబ్బులు సంపాదించి, తక్కువ వస్తువులను కలిగియున్న వ్యక్తులను చూచినప్పుడు, ఆ వ్యక్తికి మరియు దేవునికి మధ్యన తక్కువ విషయాలున్నాయని గుర్తుంచుకోవాలి.

## జీవిత చరిత్ర (వ్యాపారి)

వ్యాపార సంబంధమైన వస్తువులను బేరంమాడి, కొని, అమ్మే వ్యక్తిని వ్యాపారి అని అంటారు. ఈ పదాన్ని వ్యాపారమును కలిగియున్న లేక వ్యాపారము చేయు స్థలములో పనిచేయుచున్న వ్యక్తికొరకు ఉపయోగించబడియున్నది.
బాధ్యతలు : వారు ఉన్నటువంటి ప్రజల మధ్యలో అవసరమైన ప్రాథమిక వస్తువులను మరియు అవసరమైన ఔషధములను కూడా అందిస్తూ ఉంటారు. వీటితోపాటు అదనంగా అనేక వస్తువులను కూడా అమ్ముతూ ఉంటారు. ప్రపంచములోని అతీ పాత చర్యలను వ్యాపారులు అనుకరిస్తూ ఉంటారని గమనించడం ఆసక్తికరమైన విషయం.

అవకాశాలు : వ్యాపారులంటే వస్తువులను (లేక పదార్థములను) కొని, అమ్మేవారు. ఈ వ్యాపారమును చేసేవారు పట్టణములోని అనేకమంది ప్రజలను సంప్రదిస్తూ ఉంటారు. అలా ప్రజలతో సంప్రదించినప్పుడు యథార్థమైన వ్యక్తిగాను, ప్రతియొక్క వినియోగదారుడిపట్ల చక్కగా ప్రవర్తించు వ్యక్తిగాను ఉండడం చాలా ప్రాముఖ్యము. దేవుని యొక్క మంచితనమును పంచుకోవడానికి ఒక ఉత్తమమైన మార్గము మీ జీవితాన్ని చూపించడమే. తద్వారా దేవుని యొక్క మంచితనాన్ని అనుభవించినవారిని మీరు కలిసినప్పుడు ఇతరుల విశ్వాసము కూడా పెరుగుతుంది.



## ప్రశ్నలు మరియు జవాబులు

1. దేవునిని సేవించుటకంటే మీ ప్రణాళికలు చాలా ఎక్కువ ప్రాముఖ్యమైనవని అనుకొనిన చివరి క్షణం ఏది?

దేవుడు మన జీవితాలపట్ల కలిగియున్న ప్రణాలికలను అర్థం చేసుకోవడం చాలా కష్టం. దేవునిని సేవించాల లేక మన కలల్ని సాకారము చేసుకోవాలా అని నిర్ణయము తీసుకోవడం చాలా కష్టం అని మనం చెప్పవచ్చు. దేవుడు మన కొరకు ఉంచిన సంగతులను మనం ఆయన కనుదృష్టితో చూచుటకు ప్రయత్నించినట్లయితే మనకున్న దృక్పథం సంపూర్ణముగా మారిపోతుంది. ఇది మనము కలిగియుండె కలలను త్యాగము చేసుకోవడమును గూర్చి మాట్లాడుటలేదు; మన జీవితముపట్ల దేవుని ప్రణాళికను స్వీకరించుటకు సేర్చుకోవడమైనది.

అబ్రాహాము తన జీవితముపట్ల ఒక తీవ్రమైన నిర్ణయాన్ని తీసుకున్నాడు, అదేమనగా ఆయనకున్న సమస్తమును విడిచి, ఆయనకు తెలియని దేశమునకు వెళ్ళాడు. అయితే ఆయన దేవుని ప్రణాళిక చాలా ఉత్తమమైనదని మరియు తండ్రియైన దేవుని చిత్తమును చేయుట ద్వారా తను కలిగియున్న కలలు కూడా నెరవేర్చబడుతాయని విశ్వాసమును కలిగియున్నాడు.


2. మీరు దేవుని కొరకు మీ ప్రేమను చూపించాలని ఎప్పుడైనా ఏ విధముగానైనా బలవంతపెట్టబడియున్నారా?

దేవుని విషయాలకు మనం విలువనిచ్చినప్పుడు, వాటిని హృదయమునుండి చేయాలి, ఇది ఆయనపట్ల ప్రేమను మరియు మీ కృతజ్ఞతను చూపించుకొనుటయైయున్నది. మనము తండ్రిపైన ఆధారపడియున్నామని మన క్రియల ద్వారా మనం చెప్పవలసినవారమైయున్నాము. ఉదాహరణకు, ధనవంతుడైన యౌవనస్థుడు నిజంగా తన ఆస్తిపాస్తులలో భాగమొందలేడు, ఎందుకంటే అవి అతనికి చాలా ప్రాముఖ్యమైయుండెను.


3. దేవుడు నా జీవితమునుండి ఏమి కోరుకుంటున్నాడో నాకు ఎలా తెలుస్తుంది?

ప్రతిరోజు మనం దేవుని వైపు చూచినట్లయితే మనం ఏమి చేయాలని లేక ఎలా ప్రవర్తించాలని దేవుడు కోరుకుంటున్నాడని మనం అర్థం చేసుకోవచ్చు. గుర్తుంచుకొనండి, ఆయన మీతో వ్యక్తిగత సహవాసము చేయాలని ఇష్టపడుచున్నాడు, ఆయనకు మీకు మధ్యన వచ్చే ఎటువంటి అడ్డుబండనైనా మీ జీవితములోనుండి తీసివేయండి. మిమ్ములను ఇతరులతో పోల్చుకోవద్దు; దేవుడు ఒక్కొక్కరితో ఒక్కొక్క విధంగా పని చేస్తాడు. ఆయన ఉద్దేశ్యము ఎల్లప్పుడూ మన జీవితాలలోని అన్ని కోణాలలో పునరుద్ధణ చేయు విధంగా ఉంటుంది.

## పద వినోద జవాబులు











## ఆట

### *నిమ్మకాయ ఆట*



పిల్లలను రెండు గుంపులుగా చేయండి. ఆరంభ గీతనుండి కొంత దూరములో ఒక బ్లాక్ బోర్డునుగానీ లేక ఒక పెద్ద కాగితమును గానీ ఉంచండి. ప్రతి గుంపులోని మొదటి విద్యార్థికి ఒక పెన్సిలును మరియు ఒక చమచాను ఇవ్వండి. ఆ విద్యార్థి తన నోటితో ఒక చమచాను పట్టుకోవాలి, ఆ చమచా మీద ఒక నిమ్మకాయను పెట్టుకొని వెళ్ళాలి. అక్కడున్న నాయకుడు “వెళ్ళు” అని చెప్పినప్పుడు, ఆ నిమ్మకాయను క్రిందకి పడవేయకుండ ఆ బ్లాక్ బోర్డు దగ్గరకు తీసుకువెళ్లి, బైబిలు వాక్యములో మొట్ట మొదటి పదమును వ్రాయాలి. ఆ తరువాత ఆ విద్యార్థి తన బృందము దగ్గరకు వచ్చి, పెన్సిలును, నిమ్మకాయను ఇంకొక విద్యార్థికి ఇవ్వాలి. బైబిలు వాక్యమంతటిని, రిఫరెన్సును ఏ విద్యార్థుల గుంపైతే సరిగ్గా వ్రాస్తారో, వారే ఈ ఆటలో గెలుపొందుతారు.




## ఇంటి పని (హోం వర్క్)

మీరు ఎక్కువగా విలువనిచ్చే లేక మీరు ఎక్కువగా ఇష్టపడే వస్తువునుగానీ లేక బొమ్మనుగానీ ఎన్నుకోండి (మీరు నిజంగా విలువనిస్తేనే), ఆ తరువాత ఆ వస్తువును లేక బొమ్మను లేనివారికి ఇవ్వండి. ఇలా చేయడానికి ఈ వారం మీకు కష్టమైనట్లయితే, దానిని వచ్చే వారంలో ప్రయత్నించండి. మీరు ఇలా చేసిన తరువాత, మీ సండే స్కూలులో దానిని పంచుకొనండి. ఇది ఎలా ఉంది?

# యేసు ఆజ్ఞలను అనుసరించండి

04



యేసు 10 మంది కుష్ఠు రోగులను స్వస్థపరిచాడు : లూకా.17:11-19

## నాటిక (భాగము 1)

సహాయము కొరకు బృందాన్ని అడగాలని ప్రతినిధి వస్తాడు. యేసును అంగీకరించిన తరువాత తన ప్రవర్తనలో గొప్ప మార్పు ఉన్నట్లుగా తన తల్లిదండ్రులు గమనించారని చెప్తాడు, ఇది చాలా ఆశ్చర్యకరం. అయితే అతను చెడ్డ మాటలు పలకడం ఆపలేదు; అవన్నియు అతనిలోనుండి వచ్చేసాయి. ఇతను బలవంతుడగుటకు మరియు వాటిని నిలిపివేయుటకు ఏదైనా ఉందా? పరిశోధకురాలు తన ఇంటి పనులన్ని చేసుకోవడములో ఎంత ఇబ్బంది పడుతూ ఉంటుందో, పనులు చేసుకోలేక అలసిపోతుందో, అది తన తల్లి విషయములో ఎంత బాధగా మారుతుందో పంచుకుంటుంది. అయితే పరిశోధకురాలు ఇంకా ఎక్కువగా చాలా చక్కగా పని చేయాలనుకుంటుంది. కొంత కాలం క్రితం, ఆమె తన బైబిలును తన పరుపు ప్రక్కనే పెట్టుకునేది, ప్రతిరోజు ఉదయం బైబిలును చదువుతూ ఉండేది మరియు ప్రార్థన చేసుకునేది మరియు ఆమె పరుపు మీదనుండి లేవడానికి మునుపే దేవునికి పాటలు పాడేది. ఇలాంటి భక్తి చేసుకోవడం చాలా సులభమే, అయితే ఆమె ఇంటి పనులను చేసుకోవడములో కూడా బాగుగా చురుకుగా ఉన్నది. ఎందుకంటే దేవునితో సమయాన్ని గడిపిన తరువాత ఆ రోజు ఉదయాన్ని ఒక మంచి ధోరణితో ఆరంచంచడానికి సహాయపడుతుంది. ఇలాగ ప్రయత్నిస్తానని ప్రతినిధి నిర్ణయం తీసుకుంటాడు. ఇలా ఎల్లప్పుడూ చేస్తూ ఉండాలని పరిశోధకురాలు అతనిని ప్రోత్సహిస్తుంది. ఎందుకంటే, మార్పు అనేది కాలక్రమేపి వస్తుంది. వారు తమ పనులకు సరియైన సమయానికి వెళ్తారు.

## పాఠం

యేసు 'వారి మీద' కనికరం చూపించాడు. యేసు ప్రభువు ఈ ప్రజల దగ్గరికి వెళ్ళడని  ప్రజలు అనుకున్నారు గానీ యేసు వారిని ప్రేమించి, వారిని స్వస్థపరిచాడు.

లూకా.17:11-19

యేసు స్వస్థపరిచిన దగ్గర ఎటువంటి సమారంభం లేదు, ఎటువంటి ఆచారం లేదు లేక ప్రత్యేకమైన ప్రార్థన లేదు. పాత నిబంధన ఆజ్ఞను పాటించడానికి వారు యాజకుల దగ్గరికి వెళ్లాలని యేసు వారికి ఆజ్ఞలను జారి చేశాడు. యేసు చెప్పినట్లుగా 10 మంది కుష్ఠు రోగులు చేశారు, వారందరూ భయంకరమైన కుష్ఠు రోగమునుండి స్వస్థపరచబడ్డారు. యేసు ఆజ్ఞాపించిన సుళువైన ఆజ్ఞలను వారు పాటించినందున వారి జీవితాలలో అద్భుతమైన ఆశీర్వాదములను పొందారు. వారిలో ఒకడు మాత్రము తిరిగి యేసు వద్దకు వచ్చి, ఆయనను ఆరాధించాడు, జరిగిన అద్భుతము కొరకు యేసుకు వందనాలు చెప్పాడు.

మన జీవితాలలో జరిగిన అద్భుతమును (లేక, అద్భుతాలను) స్వీకరించడం చాలా సులభం, అయితే జరిగిన ఆ అద్భుతం నిమిత్తమై దేవునికి కృతజ్ఞతలు చెల్లించడం అంత సులభం కాదు!

అందుచేత, మనం ఈ కథనుండి కనీసం మూడు విషయాలను నేర్చుకుంటాం. మొదటిది, మనకు కావలసినవాటిని దేవునిని అడగడం మంచిదే, ఆయన ఇచ్చే ఆశీర్వాదాలకు యోగ్యులము కాదని తెలిసిన అడగడం మంచిదే.

రెండవది, దేవుడు మనకు ఏదైనా ఆదేశాలను ఇచ్చినప్పుడు, మనం ఆ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలి.

మూడవది, మనం ఎల్లప్పుడూ దేవునికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి మరియు దేవుడు మనకొరకు చేసిన కార్యములను గూర్చి ఇతరులకు చెప్పాలి!

## కంఠత వాక్యము

ఫిలిప్పి.4:6 "దేన్ని గూర్చి చింతపడవద్దు. ప్రతి విషయంలోను ప్రార్థన విజ్ఞాపనలతో కృతజ్ఞతాపూర్వకంగా మీ విన్నపాలు దేవునికి తెలియజేయండి."

## నాటిక (భాగం 2)

మిషన్ నుండి వెనక్కి వచ్చిన తరువాత, ఎంతో సాధారణమైన విధంగా యేసు ఆ కుష్టురోగులను స్వస్థపరిచిన విధానమును నెమరు వేసుకొని వారు ఆశ్చర్యపోయారు. చాలా సులువైన ఆజ్ఞలను పాటించుటవలన ఎంతో గొప్ప మార్పును తీసుకొని రావచ్చునని ప్రతినిధి చెప్తాడు. దేవుడు పరిశోధకురాలి జీవితములో తెస్తున్న మార్పు కొరకు దేవునికి కృతజ్ఞతలు చెబుతూ, ఆయనను స్తుతించాలని, తన తల్లికి ఇంకా ఎక్కువ సహాయకరంగా ఉండాలని పరిశోధకురాలు తెలుసుకుంటుంది. వారి ఇద్దరి జీవితాలలో మంచి మార్పు ఎలా జరిగిందో మరియు వారు ఆ విషయాలకొరకై వారు దేవునిని ఎలా స్తుతించియున్నారో నాయకుడు చెబుతాడు.

## న్యాయము

ఇతర ప్రజల జీవితాలలో దేవుడు ఏమి చేశాడో చూడండి, వారితో మీరు కూడా ఆనందించండి!


## జీవిత చరిత్ర (నర్స్)

రోగగ్రస్తుల దగ్గర, గాయాలపాలైనవారిదగ్గర, చనిపోయే పరిస్థితిలో ఉన్నవారి దగ్గర సహాయము చేసే వ్యక్తిని నర్స్ అని అంటారు. నర్స్ ఖచ్చితంగా వైద్యుని ఆదేశాలను పాటించాలి. నర్స్.కి ఎటువంటి వయస్సున్న వారిదగ్గర బాధ్యత ఇచ్చిన ఆ ప్రజల దగ్గర సేవ చేయాలి, ఈ బాధ్యత ఒక్కరిగానున్న చేయాలి లేక వైద్య బృందముతో ఉన్నా కూడా చేయాలి.

బాధ్యతలు : రోగులు ఎక్కడ ఉన్నారో అక్కడికి వెళ్లి వారి బాగోగుల మీద దృష్టిని కేంద్రీకరించాలి. రోగులను ఆరోగ్య జీవితాన్ని మెరుగుపరచడానికి, వారి ఆరోగ్యమును కాపాడుటకు వారి పాత్ర చాలా ప్రాముఖ్యమైనది. నర్స్ తప్పనిసరిగా వైద్యపరమైన ఆదేశాలతో రోగులను పర్యవేక్షించాలి మరియు ప్రతియొక్కరికి సరియైన పోషణను అందించాలి.

అవకాశాలు : ప్రజల నమ్మకాన్ని సంపాదించుకుంటూ, వారి జీవితాలను గొప్పగా ప్రభావితం చేయుటకు వారు సేవ చేయుటకు వీలుగా ఉంటుంది. సాంకేతిక మరియు సైద్ధాంతిక జ్ఞానానికి తోడుగా, ఇటువంటి ప్రాముఖ్యమైన ఉద్యోగములో ఉన్నప్పుడు వారు సేవ చేసే ధోరణిని కలిగియుండాలి. దీనికి చాలా పెద్ద సహనం కావాలి, రోగులను ఆదరించడానికి అధికస్థాయిలో సానుభూతి కావాలి, వారి జ్ఞానాన్ని పెంపొందించడానికి ఓర్పు, నిబద్ధత కావలి మరియు ఇతరులకు సంఘీభావము లభిస్తుంది.

## ప్రశ్నలు మరియు జవాబులు



1. నేను ఎల్లప్పుడూ ఆదేశాలను పాటించాలా?

ప్రతిమారు నేను ఒక ఆటను గానీ లేక ఒక క్రొత్త వస్తువునుగానీ కలిగియుంటానని నేను గుర్తు పెట్టుకోవాలి, అందుచేత, ఆ ఆటలోనైనా లేక ఆ వస్తువును ఎలా ఉపయోగించలనిన నేను తప్పకుండగ అక్కడ వ్రాయబడిన సూచనలను (ఆదేశాలను) చదవాలి. కాబట్టి సూచనలు సహాయకరంగా ఉంటాయని నేను అర్థం చేసుకున్నాను, బర్తిమయిని కొలను దగ్గరకు వెళ్లి, నీ కళ్ళను కడుగుకొనుమని యేసు చెప్పినప్పుడు, ఆ గ్రుడ్డివాడు యేసు ఆదేశానికి లోబడినప్పుడు, తన చూపును తిరిగి పొందుకుంటాడు. ఒకసారి ఆలోచించండి ఆ వ్యక్తి యేసు ఆదేశానికి లోబడలేదనంటే ఏమి జరిగి ఉండేదో ఆలోచించండి. అతను వాటిని అనుసరించాడు మరియు ఆరోగ్యంగా మారాడని తెలుసుకోవడం మంచిది.


2. నేను కృతజ్ఞత కలిగి ఉండాలని నా తల్లిదండ్రులు ఎందుకు చెబుతారు?


మీరు కృతజ్ఞత కలిగియుండాలని మీ తల్లిదండ్రులుగానీ లేక మీ పెద్దవారు గానీ సలహా చెప్పినప్పుడు మీకు వేరొక విధంగా ఉండవచ్చు, అయితే ఇటువంటి ధోరణిని మనం ప్రతిరోజు కలిగియుండాలి. పాఠములో యేసు 10 మంది కుష్టు రోగులను స్వస్థపరిచాడు మరియు వారిలో ఒకరు తాను స్వస్థత పొందానని తెలుసుకొని, జరిగిన అద్భుతము కొరకు ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలని ఆయనవద్దకు తిరిగి వచ్చాడని మనము తెలుసుకున్న మంచి విషయమును గూర్చి ఒక క్షణం ఆలోచించండి. మిగిలినవారందరూ ఎక్కడ ఉన్నారు, స్వస్థత పొందింది 10 మంది కాదా అని యేసు అతనిని అడుగుచున్నాడు. యేసు అడిగిన ఈ ప్రశ్నలో మనకు తెలియవచ్చేది ఏమిటంటే, కృతజ్ఞత కలిగియుండడం ఆయనకు మంచి ధోరణియైనప్పుడు, మనం కృతజ్ఞత కలిగియుండడం కూడా చాలా ప్రాముఖ్యము.


౩. నా తల్లిదండ్రుల సూచనలు (లేక, ఆదేశాలు) దేవునికి విరుద్ధంగా ఉంటే, నేను వాటిని అనుసరించాలా?

సమస్త అధికారము దేవుని వద్దనుండే వస్తుందని బైబిలు చెబుతోంది; దానిని ఆధారము చేసుకొని మన తల్లిదండ్రులు మనకు చెప్పేది మనం చేయవచ్చు, దేవునికి విరుద్ధంగా మనం జరిగించనంతవరకు మనము చేయవచ్చు. సంఘ సహవాసానికి వెళ్ళవద్దని మా తల్లిదండ్రులు చెబితే,  దేవుని వాక్యమునుండి అనేకమైన ఆలోచనలు వినడానికి అవకాశం ఉంది. మనం స్వంతంగా నిర్ణయాలు తీసుకునే సమయము వస్తుంది, మన తల్లిదండ్రులను మనం గౌరవించాలి మరియు దేవుని ఆజ్ఞలకు లోబడాలి. ఈ రెండింటిని మనం కలిసి చేయాలి.


## పద వినోద జవాబులు






## ఆట




***మ్యూజికల్ హగ్స్ (సంగీతపరమైన ఆలింగనములు)***

పెద్ద గుంపుగా తయారయ్యేంతవరకు పిల్లలను చిన్న చిన్న గుంపులుగా మార్చండి. పాల్గొనువారందరూ గదిలోనికి ఎగిరి దూకుతూ వెళ్తున్నప్పుడు సంగీతమును (లేక, పాట) వేయాలి. సంగీతము ఆగిపోయినప్పుడు, ప్రతియొక్కరు ఇంకొక్కరిని ఆలింగనం చేసుకొని వారి పేరు చెప్పాలి. అలాగే సంగీతమును మరల వేస్తారు, ఇప్పుడు ముగ్గురు పిల్లలు ఆలింగనం చేసుకుంటారు, వారి పేర్లను చెబుతారు. ఇలా సంగీతమును వేస్తూ ఆపుతూ చేస్తూ ఉండగా ఒక పెద్ద సంగీతపు ఆలింగనమును చేసుకుంటారు.




## ఇంటి వద్ద చేసే పని (హోమ్ వర్క్)

మీరు దేవునిని అడిగిన విషయాలన్నిటిని గూర్చి, మీరు ఈ వారములో పొందుకొనిన విషయాలను గూర్చి మరియు మీరు అడిగినవి పొందుకొనని విషయాలను గూర్చి ఆలోచించండి. మీ కుటుంబము కొరకు లేక మీ స్వంత జీవితము కొరకు దేవునికి కృతజ్ఞతలు చెప్పడానికి కొంత సమయాన్ని కేటాయించండి, ఆ తరువాత సండే స్కూలులో వీటిని గూర్చి మీ ఉపాధ్యాయులకు చెప్పండి.

# యేసువలె తగ్గించుకొని ఉండండి

05



**యేసు తన శిష్యుల పాదాలను కడిగాడు : యోహాను.13:3-17**

## నాటిక (భాగము 1)

ఈ రోజు వారు తమ మిషన్ పని అయిపోయిన తరువాత కాల యంత్రాన్ని శుభ్రపరచుకోవాలి. ప్రతినిధి యంత్రాన్ని రెండుమార్లు శుభ్రపరిచాడు, మరియు ఈ రోజు పరిశోధకురాలి వంతు. ఆమె యంత్రాన్ని శుభ్రము చేయడానికి ఇష్టములేక, తప్పించుకోవాలని ప్రయత్నము చేస్తూ ఉంటుంది. ఆమె బృందమంతటికీ పెద్దదైనే విషయాన్ని ప్రక్కకు పెడితే, ప్రతినిధే దానిని శుభ్రపరచాలి. వారు తరిగి వచ్చినప్పుడు, ఈ రోజు యంత్రాన్ని శుభ్రపరిచేది ఆమె వంతు, ఆమె తప్పకుండా శుభ్రపరచాలని నాయకుడు ఆమెకు చెబుతాడు. ఆమె దానికి ఒప్పుకుంటుంది.

## పాఠం

యేసు తన శిష్యులతో కూర్చొని భోజనము చేసేటప్పుడు, శిష్యులను ఆశ్చర్యపరిచే ఒక విషయాన్ని ఆయన చేశాడు. అప్పుడు యేసు అలా చేయడానికి వీల్లేదని పేతురు చెబుతాడు. ఇప్పుడు దాని విషయమై ఒకసారి చూద్దాం.

యోహాను.13:3-17 వచనాలను చదవండి.

యేసు చేసిన పని కేవలము దాసులు (లేక, పని మనుష్యులు) మాత్రమే చేస్తారు. లూకా.22:27 వచన భాగములో పరిచర్య చేసేవాడు గొప్పవాడా లేక పరిచర్య చేయించుకునేవాడు గొప్పవాడా అని యేసు శిష్యులను అడుగుతాడు. అవును, పరిచర్య చేసేవాడు గొప్పవాడు. "పరిచర్య చేసేవారిలో నేను కూడా ఒకడిని" అని యేసు చెప్పాడు మరియు ఆ మాటను తన క్రియలలో యేసు తెలియపరిచాడు. తనకు ద్రోహం చేసే వ్యక్తిని గూర్చి తెలిసినప్పటికీ, ఆ శిష్యుని పాదాలను సహితము ఆయన కడిగాడు. యేసు తన తగ్గింపును ఇతర విధానాలలో కూడా చూపించాడు. ఆయన పరలోకాన్ని వదలుకొని, ఒక శిశువుగా ఈ లోకానికి వచ్చాడు! ఆయన పెద్దవాడైనప్పుడు తనకంటూ ఒక ఇల్లును కట్టించుకోలేదు. ఆయనకు సేవకులు లేరు. ఆయనను ఆరాధించాలని ఎవరికీ చెప్పలేదు. ఆయన తీర్పు ఎదుట నిలువబడినప్పుడు, ఆయన మీద నేరము మోపేవారికి విరుద్ధంగా ఒక మాటైన బదులు పలుకలేదు. ఆయనను హేళన చేస్తున్న సైనికులను ఆయనను గద్దించలేదు.

చివరికి, ముగింపులో, ఆయన తన ప్రాణమును తన గొర్రెలైన మనకొరకు పెట్టాడు. "ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందు నంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను" అని ఫిలిప్పి.2:8 తెలియజేయుచున్నది.

మనం యేసు మాదిరిని అనుసరించాలని మరియు అందరికి దాసులమైయుండాలని యేసు చెప్పాడు. మనం ఇష్టపడే వ్యక్తులకు మాత్రమె కాదు గానీ దేవుడు సృష్టించిన ప్రతియొక్కరికి దాసులమైయుండాలి.

## కంఠత వాక్యం

*ఫిలిప్పి.2:3-4* "స్వార్థంతో గానీ వృథాతిశయంతో గానీ ఏమీ చేయవద్దు. వినయమైన మనసుతో ఇతరులను మీకంటే యోగ్యులుగా ఎంచుకోండి. 4మీలో ప్రతివాడూ తన సొంత అవసరాలే కాకుండా ఇతరుల అవసరాలను కూడా పట్టించుకోవాలి."

## నాటిక (భాగము 2)

వారు వెళ్ళిన ప్రయాణమునుండి తిరిగి వచ్చి, యేసు ఎలా మోకాళ్లు ఊని, శిష్యుల పాదాలను ఎలా గడిగాడో, విశ్వమంతటికీ గొప్ప రాజు ఎవరో అనే విషయాలను గూర్చి చర్చించుకుంటారు. ఇది ఒక గొప్ప అద్భుతమైన పరిచర్యగా కనిపించుచున్నది! శిష్యులలో కొంతమంది తమ కాలి వ్రేళ్ళ మీద పులిపిర్లలాంటివి కలిగియున్నారు! పాదాలన్ని బాగా గలీజుగా ఉన్నాయి. కాల యంత్రాన్ని శుభ్రపరచుకునేదానిని గూర్చిన తన ధోరణి విషయమై పరిశోధకురాలు క్షమాపణలు చెప్పింది. నాయకుడు ఒక క్షణం ఆలోచించి, కాల యంత్రాన్ని ఈ రోజుకు నేను తుడుస్తాను అని నిర్ణయించుకుంటాడు, మరియు పరిశోధకురాలు తరువాత ఎప్పుడైనా శుభ్రము చేయవచ్చునని చెబుతాడు. పరిశోధకురాలి సహాయకులు ఆపరేషన్ కంట్రోల్ డెస్క్ శుభ్రము చేస్తారు, మరియు మెకానిక్ చేసే ప్రాంతములో ఉన్నటువంటి అదనపు పరికరాల గ్రీసును శుభ్రము చేయడానికి ప్రతినిధి సహాయకులు వస్తారు.

## న్యాయం

యేసు ప్రజలకు సేవ చేయడానికి వచ్చాడు మరియు మనం ఆయన మాదిరిని అనుకరించాలి. అందుచేత, ఇతరులకు సేవ చేయడానికి, మన శత్రువులకైనా సేవ చేయడానికి సులభమైన మార్గాలనే ఎన్నుకోవాలి.

## జీవత చరిత్ర (సందేశకుడు లేక మెసెంజర్)

ప్రజల వద్దనుండి పత్రికలను లేక ప్యాకేజిలను (లగేజులను) సేకరించి, అవి చేరవలసిన చోటికి చేర్చడమే ఒక సందేశకుని కర్తవ్యం. ఈ వస్తువులు ఒకే పట్టణములో చేరివిగా ఉంటాయి లేక ఇతర ప్రాంతాలకు చేర్చేవిగా ఉంటాయి.

బాధ్యతలు : సందేశకుడు చేర్చవలసిన వస్తువులను భద్రముగా చేర్చేవాడిగా లేక యథార్థమైన వ్యక్తిగా ఉండాలి. సందేశకులకు ఎక్కువ పనులు ఉన్నప్పటికిని, వారి వినియోగదారులను ఎక్కువ చేసుకోవడానికి వారి నమ్మకాన్ని సంపాదించుకోవడం చాలా ప్రాముఖ్యము.

అవకాశాలు : వారు ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్నప్పుడు, ప్రజలు వారి మీద వ్యక్తిగత పనులను కూడా అప్పగించవచ్చు, ఇలా చేయడం ద్వారా వారు ఎల్లప్పుడు గుర్తుండిపోతారు. అయితే బాధ్యతతో ఆ సేవను చేయడానికి సద్వినియోగం చేసుకోవాలి, ప్రతిసారి ప్రజల వస్తువలను అందించుటలో ఉత్తమమైన పనినే చేయాలి.

ప్రస్తుత కాలానికి, ప్రజలలో నమ్మకం పోయింది. అనేకమైన మోసాలు జరిగిన సందర్భాలలో మొట్ట మొదటిగా సందేశక సేవను ఉపయోగించుకునేవారు చింతించకుండ ఆపడం చాలా కష్టం. అటువంటి పరిస్థితి ముందుకు సాగుతుందా లేక మారుతుందా అని సందేశకుడే నిర్ణయిస్తాడు.

## ప్రశ్నలు మరియు జవాబులు

1. నేను తగ్గింపు కలిగి ఉండడానికి ఎటువంటి చర్యలను తీసుకోవాలి?

అనేక పరిస్థితులలో మనం తగ్గింపు కలిగి ఉండునట్లు “అభ్యసించవచ్చు.” మనం దేనినైనా ఎన్నుకునే అవకాశం ఉన్నపుడు, ఎటువంటి బడాయిలు లేకుండా పద్ధతిగ ఉండాలి. మీకంటే ఇతరులు చాలా ప్రాముఖ్యమైనవారని ఆలోచించడం మరొక విషయం. గతించిన రోజు మీరు చేసిన పనులన్నిటిని ఒకసారి ఆలోచించండి, మీరు తగ్గించుకొని ఉన్నారా లేక అహంకారులుగా ఉన్నారా అని మీరే అర్థం చేసుకోగలుగుతారు.

2. నా గురించి ప్రజలు అబద్ధాలు చెప్పినప్పుడు నేను అవమానం పొందకుండు నిమిత్తం పోరాటం చేయాలా?

అటువంటి పరిస్థితులలో మౌనంగా ఉండడం కొంచెం కష్టమే. సహజంగా మనల్ని మనం సమర్థించుకుంటాం, ఇతరులు మన మీద మోపినవాటిని ప్రక్కకు పెడతాం. యేసు ప్రభువు తీర్పు సమయములో ఎటువంటి పరిస్థితుల ద్వారా వెళ్ళాడో మనం చూచినట్లయితే, వారు తప్పుడు ఆరోపణనలు ఆయన మీదకి నెట్టి, ఆయనను చంపుతారు. అయినప్పటికీ ఆయన ఒక్క మాటైన పలుకలేదు. వారు మిమ్మును గూర్చి చెప్పేవన్ని అబద్ధాలని వారు గ్రహించుటకు వారికి సమయాన్ని ఇవ్వండి. వీటిని గూర్చి మీరు మాట్లాడకుండానే, మీ విషయమై ప్రజలు బాగుగా ప్రవర్తించడమును మీరు చూస్తారు.


3. నా స్నేహితులు లేక సహోదరులు తగ్గింపు కలిగి ఉండునట్లు నేను ఎలా చెప్పగలను?

వారు మనలో ఆ తగ్గింపును చూడడమే మనం చేయవలసిన ముఖ్యమైన విషయం. మాటలు కొంతమట్టుకు అపార్థం కావచ్చు; అయితే మన క్రియలు వాటికొరకు చక్కగా మాట్లాడుతాయి. అటువంటి విషయములో సామర్థ్యముగలవారిని అభినందించండి మరియు సహాయము కొరకు అడగడం అనేది తగ్గింపును సూచించే కార్యం. మీరు ఎలా ఉండాలనుకుంటున్నారో అలాగే ఉండండి.

## పద వినోద జవాబులు






## ఆట

### *కుతూహలం పుట్టించే పెట్టె*



కొన్ని పనుల పేర్లను కాగితపు ముక్కలు మీద వ్రాసి, వాటిని చుట్టి ఒక పెట్టెలోగానీ లేక ఒక సంచిలోగానీ వేసి సిద్ధంగా ఉంచండి. ఉదాహరణకొరకు, ఒక బైబిలు వాక్యం చెప్పండి, ఒక పాటను పాడండి, మీ క్రయన్సును పంచుకొనండి, మీకిష్టమైన బొమ్మను పంచుకొనండి, ఇంకా మొదలగు వాటిని వ్రాయండి. ఒక సైగ చేసేంతవరకు వృత్తాకారములో నిలువబడియున్న పిల్లలు ఆ పెట్టెను ఒకరి చేతినుండి మరొకరు చేతికి పంపిస్తూ ఉండాలి, సైగ చేసినప్పుడు ఆ పెట్టెను ఆపాలి. అప్పుడు ఆ పెట్టెను పట్టుకున్న వ్యక్తి, ఆ పెట్టెను తెరిచి, ఆ పెట్టెలోని ఒక కాగితపు ముక్కను తీయాలి, అందులో వ్రాసిన దానిని చేసి చూపించాలి. ఆ పెట్టెలోని కాగితపు ముక్కలన్నీ అయిపోయేంతవరకు ఆటను ఆడి ముగించాలి. చివరి చర్యను ఎవరైతే చేసి చూపిస్తారో వారే ఆటను ముందుకు తీసుకు వెళ్తారు.




## ఇంటి వద్ద చేసే పని (హోం వర్క్)

స్కూలు వద్దగానీ లేక మీ ఇంటిలోగానీ ఎవరైనా తమకు సహాయము కావాలని మిమ్మును కోరకముందే వారికి సహాయము చేయండి. స్కూలు వద్ద మీరు ఎప్పుడూ శుభ్రపరచని గదినుండి చెత్తను ఏరి, శుభ్రము చేయండి.

# యేసువలె ఆసక్తి కలిగియుండండి

06

**యేసు బల్లలను విసరివేయుట : మార్కు.11:15-17 (యోహాను.2:13-17)**



## నాటిక (భాగం 1)

ప్రతినిధి తన సహోదరితో కలిసి ఒక చిన్నపాటి వ్యాపారమును చేయాలని ప్రతినిధి తన బృందముతో చెబుతాడు. ఆమె ఒక కళాకారిణి మరియు ఆమె అందమైన అలంకరణలు చేస్తూ ఉంటుంది, వాటిలో కొన్ని బైబిలు వాక్యాలే. అలంకరించిన ఆ బైబిలు వాక్యాలను అమ్మాలని ప్రణాళిక వేశాడు. మరియొక రోజున ఎవరో ఒక వ్యక్తి భక్తిపరమైన వస్తువుల మీద ఎక్కువ దరను పెట్టడము ఇతను చూశాడు, ఎందుకంటే అవి భక్తిపరమైనవి కాబట్టి. తద్వారా ప్రజలందరినీ దేవుని దగ్గరకు తీసుకు రావాలని ఇష్టపడ్డాడు. గోడ మీద వ్రేలాడదీయబడిన దేవుని వాక్యాల మీద ఎక్కువ దరను పెట్టాలనుకున్నాడు. ధరను ఎక్కువ చేయడం మంచిది కాదని పరిశోధకురాలు చెబుతుంది. వారు తిరిగి వెనక్కి వెళ్ళిపోవుచున్నందున ప్రతినిధి ఒప్పుకోడు.

## పాఠం

గాడిద మీద కూర్చొని యేసు యెరూషలేములోనికి ప్రవేశించాడు మరియు ప్రజలందరూ ఆయన ఎదుట తమ వద్దనున్న వస్త్రములను పరిచి స్వాగతిస్తూ, పాటలు పాడుతూ స్తుతిస్తున్నారు. ఆయన రాజైయున్నాడని చెప్పడానికి ఇదొక సూచనయైయున్నది! యూదులు చాలా చక్కగా చేశారు. యేసు దేవాలయమును దర్శించినప్పుడు, ప్రజలు దేవునికి ప్రార్థనలు మరియు ఆరాధనలు చేయుటకు బదులుగా వ్యాపారాలు చేయుచుండుటను చూశాడు, మరియు ఇలాంటి వ్యాపారాలు జరగడానికి యాజకులే అనుమతినిచ్చేవారు!

మార్కు.11:15-17 వచనాలను చదవండి.

ఇది ఎలా ఉందంటే ప్రేమ మరియు తగ్గింపును గూర్చి మాట్లాడే ఉపాధ్యాయులనుండి హింసాకాండను చూసినట్లు ఉంటుంది. అయితే, ఇక్కడ పంచుకోవలసినది చాలా ఉంది. పాత నిబంధన ధర్మశాస్త్రము క్రింద ఉన్నటువంటి ప్రజలు సంవత్సరానికి ఒకమారు దేవాలయము వద్దకు వచ్చేవారు మరియు వారు పెంచిన, పండించిన వాటిని దేవునికి సమర్పించేవారు. సమర్పించవలసినవి తీసుకురావడానికి ఎవరికైనా ఇబ్బంది కలిగితే, వారు యెరూషలేముకు వచ్చి, వారు అర్పించవలసినవాటిని కొనుగోలు చేయవచ్చు. అయితే, వ్యాపారులు దేవాలయము యొక్క ఆవరణములో వీటన్నిటిని అమ్మడానికి పెట్టుకునేవారు. విచారకరంగా, వారు వీటన్నిటిని ఎక్కువ ధరకి అమ్మేవారు. ఈ కారణాన

అర్పణలు అర్పించుటకు కొనుగోలు చేసేవారు చాలా ఇబ్బంది పడేవారు. దేవుని ఆలయము వద్ద ప్రజల అవసరతలను అడ్డు పెట్టుకొని ఈ విధంగా చేసేవారు! వారు ఇలా చేయడంవలననే యేసు వారిని దొంగలు అని పిలవడం జరిగింది. ఇతరులు దేవునిని కనుగొనే విధానములోనికి ఎవరైనా వెళ్ళేదానికంటే ఎక్కువగా దేవునిని ఇబ్బంది కలిగించేది ఏమీ లేదు. ఎందుకంటే దేవుడు ప్రజలను ప్రేమిస్తున్నాడు మరియు వారితో ఆయన ఉండాలనుకుంటున్నాడు.

మత్తయి.23:13 వచన భాగములో పరలోకమునకు వెలుపల ప్రజలను పెట్టుటకు యేసు మరల మత నాయకులందరిని శిక్షిస్తాడు. అనేకమందిపైన ఆధారపడి లేక అనేకమందికి నియమ నిబంధనలు విధించుట ద్వారా దేవునిని కనుగొనే విధానములోనికి మనం వెళ్ళకూడదు గానీ వారు దేవునిని అతి సులభంగా కనుగొనే విధానములోనికి వెళ్ళాలి.

పరలోకమునకు వెలుపల ప్రజలను ఉంచునట్లు యేసు మత నాయకులను శిక్షిస్తాడు. ప్రజల బలహీనతలను అడ్డుపెట్టుకొని లేక ప్రజలకు అనేక నియమ నిబంధనలను విధించుట ద్వారా దేవునిని కనుగొనాలానే విధానములోనికి మనము వెళ్ళకూడదు గానీ ప్రజలు దేవునిని అతి సులువుగా కనుగొనే విధంగా మనం ప్రయత్నించాలి.

## కంఠత వాక్యం

*మత్తయి.23:13* "అయ్యో, ధర్మశాస్త్ర పండితులారా, పరిసయ్యులారా, మీరు కపట వేషధారులు. మీకు శిక్ష తప్పదు. ఎందుకంటే మనుషులు పరలోకరాజ్యంలో ప్రవేశించడానికి మీరు అడ్డుగా ఉన్నారు. "

## నాటిక (భాగము 2)


యేసు రోజులలోని యెరూషలేమునుండి వెనక్కి వచ్చిన తరువాత, దేవాలయములో వ్యాపారులపట్ల యేసు స్పందించిన తీరును చూచిన ప్రతినిధి ఆశ్చర్యపోయాడు. దేవునిని కనుగొనే విధంగా ప్రజలకు సహాయము చేయాలని దేవుడు మనలనుండి ఎదురుచూస్తున్నాడని, ప్రజలు శిక్షించేవారిని కాదని లేక దేవునిని కనుగొనాలని ప్రయత్నించే వారిని అడ్డుపెట్టుకొని సంపాదించేవారిని కాదని చెప్పిన నాయకుడిని ప్రతినిధి అడుగుచున్నాడు. ఈ విషయముకొరకు కొన్ని నిమిషాలు చర్చించిన తరువాత, లాభము గడించాలనే ప్రతినిధి ధోరణిని నాయకుడు మార్చి వేసి, ప్రజలు దేవునిని కనుగొనేందుకు సహాయపడే అవకాశంగా తన చిన్న వ్యాపారము ఉండునట్లుగా చేశాడు. బైబిలు వాక్యాలతో అలంకరించిన వాటి మీద తగ్గింపు ధరను పెట్టుటకు నిర్ణయించుకున్నాడు మరియు మరిఎక్కువ బైబిలు వాక్యాలు కావాలని తన సహోదరిని అడిగాడు.

## న్యాయము

దేవుని పేరిట పేద ప్రజలను అడ్డం పెట్టుకొని డబ్బు సంపాదించుకోవాలనుకునేవారిపట్ల యేసు చాలా తీవ్ర స్థాయిలో స్పందించాడు. ఎవరైతే తమ్ముతాము సంరక్షించుకోలేకపోవుచున్నారో వారిని మనం సంరక్షించాలి, ముఖ్యంగా సంఘములో ఉన్నవారిపట్ల మనం ఎక్కువగా స్పందించాలి.

## జీవిత చరిత్ర (సైనికుడు)

సాధారణమైన భావములో సైనికుడంటే దేశవ్యాప్తంగా ఉన్నటువంటి దేశ రక్షణ బలగాలలో తప్పనిసరిగా మిలటరీ సేవలో ఉండేవాడు లేక స్వచ్ఛందంగా వ్యక్తిగతంగ నమోదు చేయించుకొనిన వ్యక్తి. దేశమును మరియు దేశములోని సమస్తమును రక్షించుటకు తర్ఫీదును సైనికుడు పొందుకుంటాడు.



బాధ్యతలు : అనేక విధములైన సేవల కొరకు సైన్యములోని సేవకులను గుంపు గుంపులుగా విభజించబడుతారు. ఉదాహరణకు, కాల్బలం, సాయుధ ఆయుధాలు, ఫిరంగులు ఉపయోగించువారు, మిలటరీ పోలీసులు, ఇంకా మొదలగునవి. సైనికుడు అతి ఉన్నతమైన విధేయత, సహకారము మరియు మార్గదర్శనమును కలిగియుంటాడు.

అవకాశాలు : క్రైస్తవ సైనికుడికి యథార్ధముగా ఉండే అవకాశమున్నది, శక్తివంచన లేకుండా పనిచేసే అవకాశము మరియు ఆదేశాలకు చురుకుగా స్పందించే అవకాశము కలదు. ఫిర్యాదులు చేయడం మానండి, పుకార్లను పుట్టించడం లేక వాటిని సమర్థించడం మానండి, మంచి ధైర్యము మీ జట్టును ఎక్కువగా బలపరుస్తుందని మరియు గౌరవమును కలిగిస్తుందని తెలుసుకొనండి. ఒక జట్టుగా సైనికుడు ఇతరులకు సహాయము చేయుటకు, ఇతరులను ప్రోత్సహించుటకు మరియు పని చేయుటకుగల మార్గాలకొరకు చూడవచ్చు. మీరు కలిగియున్న ర్యాంకుతో నిమిత్తము లేకుండా మీ జట్టుపైన ఉత్తమ ప్రభావమును కలిగియుండవచ్చును.

## ప్రశ్నలు మరియు జవాబులు

1. నేను దేవునిని సేవించు విషయములో కాకుండా నాకిష్టమైన వస్తువులపైన ఆసక్తి కలిగియుంటే ఏమి జరుగుతుంది?


మనము ఎక్కువగా ఇష్టపడే వాటిలో మనము అత్యుత్సాహమును ఎలా పెడుతున్నామనేది చాలా ఆసక్తికరమైనదే. మనం దేవునిని సేవిస్తున్నట్లయితే, మనం మన జీవితాలలో ఆయనకు స్థానమిచ్చామని అర్థం. మనం ఏదైనా క్రీడకు సంబంధించిన బృందములోగానీ లేక ఇతర చర్యలలోగానీ పాలిభాగస్తులమైతే, మనం సిద్ధపడుటకు సమయం తీసుకుంటాం మరియు ప్రతి కూడికకు హాజరు కావడానికి ఇష్టపడుతాం. మనం చేసే ప్రతివాటిలో దేవునికి మొట్ట మొదటి స్థానమిచ్చినప్పుడు, ఆయనకు అవసరమైన ప్రతిదానికి సమయాన్ని ఇవ్వడానికి చాలా సులభముగా మారుతుంది. వాస్తవానికి దీనిని మరిఎక్కువ ఆసక్తితో, సంతోషముతో చేస్తాం.

2. కొన్నిమార్లు నన్ను నేను మూర్ఖునిగా చేసుకొంటున్నానేమో మరియు ఇదంటే నాకు ఇష్టము లేదేమో అనిపిస్తుంది..

దేవుని కొరకు మీరు ఏదైనా చేసేటప్పుడు అటువంటి భావన వస్తే, దేవుని సహాయముకొరకు అడగాలని గుర్తుంచుకొనండి. అనేక సంఘ సహవాసములలో అనేకమంది అబ్బాయిలు, అమ్మాయిలు చాలా జాలీగా ఉంటారు ఎందుకంటే దేవుని కొరకు నిజమైన ఆసక్తి లేకపోవడమే. ప్రపంచములలో నలు మూలల అనేకమంది యేసు కొరకు తమ జీవితాలను సమర్పించుకొనుచున్నారు. వారు దేవుని కొరకు నిజమైన భక్తిని కలిగియుంటారు. అటువంటి అనానుకుల భావనకు మీరు లోబడునట్లు మరియు దేవుని సేవ కొరకైన ఆసక్తిని పొందుకొనునట్లు దేవుని అడగాలని నేను మిమ్ములను ఆహ్వానించుచున్నాను.

3. దేవుని ఆలయములోనుండి వ్యాపారులను బయటకు తీసుకొచ్చుటలో యేసు కోపగించుకొనినట్లుగా నేను కూడా కోపగించుకోవచ్చా?

కొన్నిమార్లు, మనం చేయాలనుకున్న వాటిని చేయడానికి అవకాశమును మనకిచ్చే క్రియలపైన మనం దృష్టిని పెట్టాలనుకుంటాం. అటువంటి క్షణాలలో యేసు మౌనంగా ఉండిపోయాడు, ఎందుకంటే తండ్రిని ఆరాధించడం అనేది దానికి అర్థమైనవాటికి ప్రాముఖ్యత ఇవ్వడం కాదు. ఆయన కోపం నేరుగా ధర్మశాస్త్ర ఉపదేశకుల మీదను మరియు పరిసయ్యుల మీదను ఉన్నింది. ఎందుకంటే, వారే దేవాలయములోనికి నేరుగా అనుమతించారు. తీవ్రమైన చర్యలను చేయాలని దేవుడు మనలను అడగకపోవచ్చు. ఇతరులను బాధించే పనులను చేయకుండా జాగ్రత్త పడండి, ఎందుకంటే వారు దేవునికి చాలా ప్రాముఖ్యమైనవారు.









## ఆట

***నా వద్దకు తీసుకురండి***



ఆటలో పాల్గొనువారు తమ్మును తామే చిన్న చిన్న గుంపులుగా విడిపోతారు. ఆ తరువాత ఆటను ఆడించే వ్యక్తికి కాస్తంత దూరములో నిలుచుంటారు. "తీసుకురండి" అని, దగ్గరిలోని వస్తువు పేరును ఆ వ్యక్తి చెప్తాడు. ఉదాహరణకు, "స్త్రీ లేక పురుషుల చెప్పులు తీసుకురండి" అని చెబుతాడు (చెప్పే వస్తువులు తరగతి గదిలో వస్తువులైయుండవచ్చు.) చెప్పబడినవాటిని తీసుకురావడానికి బృందం పరిగెత్తుతుంది. మీరు దీనిని ఎన్ని మార్లైన చేయవచ్చు, పలువిధములైన వస్తువులను తీసుకు రమ్మని బృందాలను అడగవచ్చు.




## హోం వర్క్ (ఇంటి వద్ద చేసే పని)

దేవుని కొరకు మీరు చూపించే ప్రేమకంటే ఎక్కువగా ప్రేమించేవారి పేర్లను లేక వస్తువులను పట్టిక చేయండి. బహుశ అవి (ప్రియురాలు లేక ప్రియుడు, పాఠశాల పనులు, సెల్ ఫోనులు, ఆటలు, బొమ్మలు, స్నేహితులు) దేవుని విషయమై మీకున్న ఆసక్తిని తగ్గించవచ్చును. ప్రతిదానిని ఆయన నేత్రాలతో చూచే విధంగా బోధించుటకు దేవునిని అడగండి. అంతేగాకుండా, ఈ వారం దేవునితో మాట్లాడుటకు ఎక్కువ సమయాన్ని గడపండి.

# యేసు హృదయం బయలుపరచబడింది

07



**గేత్సేమనే తోట : మత్తయి.26:36-39, 47-54**

## నాటిక (భాగం 1)

పరిశోధకురాలు ఈ రోజు చాలా బాధగా ఉంది. నిన్నటి రోజున ఆమె ఒక మంచి స్నేహితుడిని పరిచయం చేసుకున్నది, అతను ఇంకొక అమ్మాయితో ఎక్కువ సమయాన్ని గడిపాడు, పరిశోధకురాలికున్న నిశ్చయతను తీసివేశాడు మరియు ఆమె గురించి ఇంకొక అమ్మాయితో తప్పుడు మాటలు చెప్పాడు, ఆ తప్పుడు మాటలలో ఆమె రహస్యాలు కూడా చెప్పడం జరిగింది. తప్పుడు మాటలు వినిన అమ్మాయి ఆ రహస్యాలను తనలో ఉంచుకోలేదు గనుక పరిశోధకురాలు నేర్చుకున్నది. ఇప్పుడు పాఠశాల మొత్తం ఆ రహస్యాలు తెలుసుకున్నది. ఆ తరువాత పాఠశాల ఉపాధ్యాయురాలు వారినిద్దరిని పిలిచి వారికిద్దరికి ఒక పనిని అప్పగించింది! నాయకుడు మరియు ప్రతినిధి ఇద్దరు పరిశోధకురాలితో కలిసి చాలా బాధపడ్డారు, ఆమెను ఓదార్చుటకు ప్రయత్నించారు.

## పాఠం

మత్తయి.26:36-39, 47-54 వచన భాగాలను చదవండి.

యేసుకు ముందు జరగబోయే భవిష్యత్తు తెలుసు గనుక ఆయన నిజంగా ఎంతో బాధను అనుభవించాడు. మొదటిగా, యేసు ప్రార్థనలో తండ్రియైన దేవునిని మొర్ర పెట్టుకున్నాడు. మనము చింతాక్రాంతులమైనప్పుడు మనం ఏమి చేయాలో ఒక గొప్ప మాదిరి ఈ సంఘటన! పరిస్థితులు మార్పు కొరకు మనకున్న క్లిష్ట సందర్భాలలో దేవునిని అడుగుటకు, ఆయన చిత్తానికి మనల్ని మనం సమర్పించుకొనుటకు మరియు మనకు సంబంధించి నిత్యత్వపు మంచిని దేవుడు తన మనస్సులో కలిగియున్నాడని, మన చుట్టూ ఉండే ప్రజలకు మంచినే చేస్తాడని గ్రహించుటకు యేసు ప్రభువు మనకు మంచి మాదిరి.

ఆ తరువాత యూదా ఇస్కరియోతు అనే వ్యక్తి యేసు ప్రభువు ఎన్నుకొనిన మంచి స్నేహితుడు, యేసును నేరుగా హింసించుటకు ప్రజలను తీసుకొని వచ్చాడు. ఇది చాలా పెద్ద ద్రోహం మరియు ఇది యేసును చాలా దుఃఖానికి గురి చేసిన సంఘటన. యేసు అప్పటికే ఆ దుఃఖ భావనను కలిగియున్నాడు.

అయితే అటువంటి భయంకరమైన సమయములోనూ, యేసు యూదాను “స్నేహితుడు” అని పిలిచాడు మరియు యేసును పెట్టుకొనుటకు వచ్చిన వ్యక్తి గాయపడినప్పుడు, యేసు ఆ పోరాటాన్ని ఆపి, గాయపడిన ఆ వ్యక్తిని స్వస్థపరిచాడు.

ఈ కథనం యేసు హృదయాన్ని చాలా స్పష్టముగా బయలుపరుస్తుంది. యేసు చాలా బాధాకరమైన సమయములో కూడా ఎంతో దయతో నడుచుకోగలిగాడు మరియు మనందరికొరకును, తనను బాధించాలనుకునేవారికొరకును ఆయన గొప్ప ప్రేమను కనుపరిచాడు.

## కంఠత వాక్యం

*లూకా.6:27* "వింటున్న మీతో నేను చెప్పేదేమిటంటే మీ శత్రువులను ప్రేమించండి. మిమ్మల్ని ద్వేషించే వారికి మేలు చేయండి."

## నాటిక (భాగము 2)

వారు తిరిగి వచ్చినప్పుడు, వారు ఆయనను బంధించు సమయములో ఆయన దయతో ఎలా నడుచుకున్నాడోనని వారు చూచిన దానినిబట్టి వారు చర్చించుకొని ఆశ్చర్యపోయారు. పరిశోధకురాలు పాఠశాలలోని తనతో ఉన్నటువంటి అమ్మాయిని గూర్చి అలోచించి, నాకున్న పరిస్థితి చాలా చిన్న విషయం. ఆ అమ్మాయి హోం వర్కులో అనేకమైన తప్పు జవాబులు చూసినప్పటికి, ఆమెకు సహాయం చేయకుండా, ఆమెకు చెడ్డ పేరు రావాలని ఎదురు చూసిన విధానాన్ని ఆమె తన బృందముతో పంచుకున్నది. అయితే ఇప్పుడు ఆమె పరిశోధకురాలిని బాధించినప్పటికీ ఆమెకు సహాయము చేయాలని తెలుసుకున్నది. ఇది చాలా కష్టమైనప్పటికిని, యేసు చూపించిన మాదిరిని తలచుకుంటే ఆమె మరింత దుఃఖానికి గురవుతుంది. ఆ అమ్మాయిపట్ల దయగలిగి ఉండునట్లు దేవుడే ఆమెకు సహాయము చేయులాగున, యేసు ప్రభువు సహాయముతో అసాధ్యమైనవాటిని కూడా చేయగలనని తెలుసుకొనులాగున బృందమంతయు కలిసి ఆమె కొరకు ప్రార్థన చేయాలని నిర్ణయించుకున్నారు.


## న్యాయము

మిమ్మును గూర్చి ఇతరులకు చెడుగా చెప్పిన స్నేహితుడిని కలిగియున్నారా? ఇది ఎలా ఉంటుందంటే మనకి ద్రోహం చేసినట్లు ఉంటుంది! అవును నిజమే! ఇతర ప్రజలను గూర్చి కేవలం మంచి విషయాలనే చెప్పుటకు ఇష్టపడుదాం.

## జీవిత చరిత్ర (భౌతిక చికిత్స వైద్యుడు)

భౌతిక దేహ చికిత్స వైద్యుడు అనేకమైన వ్యాధులను నిర్ణయించి (నిర్దిష్టమైన అనారోగ్యమును మరియు చలనశీలతను గుర్తించడంతోపాటు కొన్ని లక్షణాలు చెప్పడం), వాటికి చికిత్స చేసి, అవి మరల సంభవించకుండ చేసేవాడు. ఎటువంటి ఔషధములు లేకుండా కలిగిన నొప్పివలన ఇబ్బందిపడినటువంటి భాగాలకు చికిత్స జరిగించి, బాగు చేయువాడు.

బాధ్యతలు :



వైద్యుడైనా లేక నర్సుగా ఉన్నవారైనా రోగిపట్ల ఎక్కువ బాధ్యత కలిగి, అమితమైన ప్రేమను చూపించాలి. భౌతిక దేహ చికిత్స చేయు వైద్యుడు ఒళ్ళు ఒత్తి, మసాజ్

చేయువాడు కాదు గానీ ఉన్నత విశ్వ విద్యాలయములో తర్ఫీదు పొంది, రోగాలకు చికిత్స చేయువాడు. వేడి, చల్లని మరియు నీళ్ళ ద్వారా థెరపి లేక దైహిక పునరావాస చికిత్సలువంటివాటిని చేసి, వాటిని అరికట్టువాడు.

అవకాశాలు : భౌతిక దేహ చికిత్స చేయు వైద్యుడు ఒకవేళ క్రైస్తవుడైతే రోగులను ప్రోత్సహించవచ్చు, వైద్యులతోను మరియు వైద్య సిబ్బందితోనూ కలిసి మంచిగా పనిచేయవచ్చు. అంతేగాకుండా, చికిత్సల విషయమై ఎప్పటికప్పుడు సమాచారమును అందించవచ్చు. రోగుల అవసరతలలో ఫిజియోతెరఫీస్ట్ (భౌతిక దేహ చికిత్స వైద్యుడు) వారితో సంబంధాలు కలిగియున్నప్పటికిని, వారికి మంచి ఆలోచనలు చెప్పుటకు మరియు కుటుంబముతోనూ, స్నేహితులతోనూ సహాయము చేయుటకు గొప్ప అవకాశాలను అందిపుచ్చుకొనవచ్చును.

## ప్రశ్నలు మరియు జవాబులు

1. దేవుడు నా చెడు అలవాట్లనుండి విడిపించగలడా?

అవును విడిపించగలడు, ఆయన మనకు మంచి చేయాలనే ఆశిస్తున్నాడు; మనమందరం విభిన్నమైన పద్ధతుల ద్వారా వెళ్తూ ఉంటాం. కొన్నిమార్లు దేవుడు మన జీవితాలపట్ల కలిగియున్నవి జరుగు క్రమములో మనకు “చెడు సంఘటనలు” కూడా జరగవచ్చు. మీరు అనానుకూలతలను అనుభవించినప్పుడు, అవి ఎందుకు జరిగాయని అర్థం చేసుకోవడం చాలా కష్టం. ఒకవేళ “ఎందుకు” జరిగాయని మనల్ని మనం ప్రశ్న వేసుకుంటే, మనం మనకున్న జ్ఞానాన్ని కోల్పోయే అవకాశం ఉంది. లోకములో మంచి, చెడులు రెండూ జరుగుతాయి. యేసు క్రీస్తు కూడా సిలువకు వేయబడక మునుపు పొందిన శ్రమలను తప్పించుకోలేదు. తన వ్యక్తిగతమైన విధానములో ముందుకు వెళ్లేందుకే అడుగులు వేసి జీవించాడు. మనకు కూడా ఇలాగే జరుగుతుంది, దేవుడు మనకొరకు ఉంచిన జీవితములో మనం అడుగులు వేసుకుంటూ ముందుకు వెళ్ళాలి.

2. ద్రోహం చేసినవారిని క్షమించడం చాలా కష్టం. మనం వారిని ఎలా క్షమించగలం?


ఇది వ్యక్తులపైన, జరిగిన సంఘటనలపైన ఆధారపడియుంటుంది. యేసు తాను ఎన్నుకొనిన వ్యక్తి చేసిన ద్రోహాన్ని అనుభవించాడు; ఇతను ఎల్లప్పుడూ అతని ప్రక్కలోనే ఉండేవాడు. ద్రోహం చేసే ఆ సమయానికి, యేసుకు అతనిపైన ఎటువంటి కోపముగానీ లేక అక్కసుగానీ లేకుండెను. ఆ పరిస్థితి యొక్క పరిణామము ప్రజలందరి క్షేమార్థమేనని ఆయనకు తెలుసు. ప్రజల హృదయాలలో ఏమున్నదో యేసుకు బాగుగా తెలుసు. (యోహాను.2:26) ద్రోహం చేసే విషయము కూడా తెలుసు. మనం దానిని కూడా తెలుసుకోవలసిన అవసరత ఉన్నది, ద్రోహిని క్షమించడం సాధ్యమే.

3. నా హృదయాన్ని నేను బాగు చేసుకోగలనా?

అవును బాగుచేసుకోగలము, అయితే మన హృదయం అనేకమార్లు గాయపడినప్పుడు బాగు చేసుకోవడం చాలా కష్టం. మనం చేసే క్రియలు లేక చేయకుండా ఆపినవి మన హృదయం ఎలాంటి స్థితిలో ఉందో చెప్పేస్తాయి. యేసుకు ద్రోహం జరిగినప్పుడు, ఆయన ఎంతో బాధపడి ఉంటాడు, అయితే ఆ సమయములో ఆయన చాలా తగ్గింపును కలిగియున్నాడు మరియు తనను బంధించడానికి వస్తున్నవారిపైన కనికరమును కలిగియున్నాడు. పేతురు

కత్తిరించిన చెవిని తిరిగి అతికించి, స్వస్థపరిచాడు. మనము ఆ విధంగా నడుచుకోగలమని నేను చెప్పలేను. ఆయన హృదయం గాయపడలేదన్నట్లుగా ఆయన తన క్రియలలో చేసి చూపించాడు.

## పద వినోద జవాబులు




మీరు నమ్మిన విషయాల ప్రకారము ఈ ప్రశ్నలకు సమాధానాలను వ్రాయండి.


1. మీ ఆప్తమిత్రుని పేరు ఏమిటి? నేను చాలా దుఃఖించుచున్నాను నేను మోసపోయినట్లు అలాగే నేను వంచించబడినట్లు
2. మీ స్నేహితుడు మీకు మోసం చేసినప్పుడు మీరు ఏమి చేస్తారు? భావిస్తాను.
3. మీ స్నేహితుడు మిమ్మల్ని డబ్బులకు అమ్మివేసిన లేక మీ గూర్చి ఏదైనా రహస్యం బయట పెట్టిన మీరు ఏమి చేస్తారు? ఇదంతా ఇలా ఉన్నప్పటికీ, యేసు అందరిపట్ల అత్యధికమైన ప్రేమను మరియు స్నేహమును కనబరచాడు.
4. యేసు సైనికుని చెవిని ఎందుకు బాగు చేసియుంటాడని మీరు అనుకుంటున్నారు? యేసు నన్ను క్షమించియున్నాడు కాబట్టి నేనెందుకు క్షమించకూడదు? నేను కచ్చితంగా క్షమిస్తాను.
5. మిమ్మును మోసం చేసినవారిని యేసువలె మీరు క్షమించగలరా? ఎందుకు? ప్రతి సమయములో, మనకు మంచి జరిగిన లేక
6. మీరు ఎప్పుడు ప్రార్థించాలి? చెడు జరిగిన మనము ఎల్లప్పుడూ ప్రార్థించాలి.



## ఆట

***నీవు ఎవరు?***

ఎవరినైనా ఒకరిని వాలెంటిరును గదిలోనుండి బయటకు రమ్మని అడగండి. ఆ వ్యక్తి బయట ఉన్నప్పుడు, మిగిలినవారందరూ తనకొరకు (విద్యార్థియైనా లేక విద్యార్థినియైనా) ఒక పనిని ఎన్నుకోవాలి. ఆ పని మనం నేర్చుకొనిన జీవిత చరిత్రలోని పాత్రలనుండైనా తీసుకోవచ్చును. తను తిరిగి లోపలికి వచ్చినప్పుడు, లోపల ఉన్నవారందరూ ఎన్నుకొనిన పాత్ర యొక్క పనులను చేయాలి. వారందరూ తనకొరకు చేసి చూపించే పనులనుబట్టి ఆ పాత్ర ఏమిటనే విషయాన్ని వాలెంటిరు తప్పకుండ కనుక్కోవాలి.







## హోం వర్క్ (ఇంటి వద్ద చేసే పని)

ఈ వారం ఎవరైనా అన్యాయముగా మిమ్ములను తిట్టినా, మోసగించినా, ఎదిరించినా వారితో పోట్లాట పెట్టుకోవద్దు. మౌనంగా ఉండి, వారికొరకు ప్రార్థన చేయండి మరియు దేవుడు మీకు సమాధానము ఇచ్చులాగున దేవునికి ప్రార్థన చేయండి. మీకు ఎలా అనిపించదనే విషయాన్ని మీ సండే స్కూలు ఉపాధ్యాయులతో చెప్పండి.

# అన్యాయం!!

08



**యేసు తీర్పు తీర్చబడుట : మార్కు.14:57-65, 15:1-15**

## నాటిక (భాగం 1)

ప్రతినిధి ఈ రోజు చాలా బాధగా ఉన్నాడు. పాఠశాలలో సాక్సర్ బంతి ఉండేదని, దానిని ఎవరో తీసుకొన్నారని మరియు దానిని తనే తీసుకున్నట్లుగా తన మీద నింద మోపుచున్నారని అతను బృందమంతటికి చెబుతున్నాడు. వాస్తవానికి అతను ఆ బంతిని తీసుకోలేదు! అతను క్రైస్తవుడైనందున అతనే తీసుకొని ఉంటాడని ఎవరో అనుకొనుచుండగా విన్నాడు. ఇది అతనిని ఎంతో కోపానికి గురి చేసింది. తన స్నేహితులైన నాయకుడు మరియు పరిశోధకురాలితో తనను తాను సమర్థించుకుంటున్నాడు. నాయకుడు అతనిని నమ్మాడు మరియు వారు వెనకటి కాలానికి వెళ్ళక ముందు అతనిని సమాధానపరిచాడు.

## పాఠం

మార్కు.14:55-65, 15:1-15 వచన భాగాలాను చదవండి.

యేసు నిరపరాధియైయుండెను. ఆయనను గూర్చి చెప్పబడిన అబద్ధాలన్ని నమ్మడానికి వీలు లేదు. యేసు ప్రభువే మెస్సయ్యా అని, ఆయనే సత్యమే అని చెప్పుట ద్వారా ఆయనపై ఆరోపణలు చేసిన వారికి ఆయన సహాయము చేశాడు. మత నాయకులందరూ ఆయనకు మరణ శిక్ష విధించబడితే చాలనుకున్నారు. యేసును చంపడానికి వారికి అధికారము లేనందున, వారు యేసును రోమా నాయకుడైన పిలాతు వద్దకు పంపించారు. అయితే పిలాతు చట్టపరంగానే యేసు నిర్దోషియని తెలుసుకున్నాడు. అయినప్పటికిని, యూదుల నాయకులు యేసు మరణాన్నే కోరుకున్నారు.

ఈ పరిస్థితులన్నిటిలోనూ యేసు తనను తాను ఎక్కడ సమర్థించుకోలేదు. ఒకవేళ ఆయన తనను తాను నిరూపించుకోవాలనుకుంటే ఆయన చంపబడియుండేవాడు కాదు. అయితే ఇది జరగాలని, ఆయన మరణము ద్వారా మనం రక్షించబడాలని యేసుకు తెలుసు.

దోషియైన వ్యక్తిని శిక్షించడం అనేది న్యాయం. అయితే యేసు పాపము చేయలేదు, అయినప్పటికి ఆయనను చాలా ఘోరంగా శిక్షించారు. ఆయన మనందరికొరకు ఇష్టపూర్వకముగా అన్యాయమును అనుభవించాడు!!

## కంఠత వాక్యం

*యెషయా.53:9* "అతడు చనిపోయినప్పుడు నేరస్థులతో అతన్ని సమాధి చేశారు. ధనవంతుని దగ్గర అతన్ని ఉంచారు. అతడు ఏ నేరమూ చేయలేదు. అతని నోట మోసం ఎప్పుడూ లేదు. "

## నాటిక (భాగం 2)

వారు తిరిగి వచ్చినప్పుడు, యేసు తీర్పులను గూర్చి, ఆయన తనను రక్షించుకొనుటకు ఏ ఒక్క మాట మాట్లాడకుండ ఎలా ఉన్నాడు అనేదానిని గూర్చి, ఆయనకు మరణ శిక్ష ఎలా విధించారో అనేదానిని గూర్చి మాట్లాడుకుంటారు. ఇది చాలా అన్యాయమని ప్రతినిధి చెబుతాడు. సార్వభౌమాధికారముగల దేవుడు అంతములో అన్నిటికి న్యాయము చేయువాడైయున్నాడని నాయకుడు అతనిని ప్రోత్సహిస్తాడు. వారు 1 పేతురు.2:23 వచనాలను వారు చదువుతారు మరియు న్యాయాధిపతియైన తండ్రిని యేసు ఎంతగా నమ్మాడో అని కూడా చూస్తారు. ప్రతినిధి ఇప్పుడు ఆ విషయాలను అర్థము చేసుకొని, దేవుడు సమస్తమును చూస్తున్నవాడని తెలుసుకొని, అతను సాక్సర్ బంతిని తీసుకోలేదనే విషయములో కూడా న్యాయం జరుగుతుందని తెలుసుకుంటాడు.


## న్యాయం

మీరు ఎప్పుడైనా తప్పుడు ఆరోపణలకు లోనయ్యారా? ఇది చాలా వేధిస్తుంది. మనం ఏ విషయములోనైనా ఎవరి మీదనైనా నేరం మోపేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి.

## జీవిత చరిత్ర (న్యాయమూర్తి)

న్యాయమూర్తి న్యాయాలయము యొక్క ఉన్నత అధికారము కలిగినవాడు. ఇరువురి ప్రజల మధ్యన ఉండే సమస్యలను పరిష్కరిస్తారు, లేక తీర్పు ఎదుటికి వచ్చిన వ్యక్తి విషయమై మోపిన ఆరోపణలకు ఆధారములు దొరికితే, నేరస్తుడిగా పరిగణించి, శిక్ష వేయుటకు నిర్ణయిస్తారు.

బాధ్యతలు : న్యాయము చేయడానికి న్యాయమూర్తులు చట్టపరంగా లోతైనా జ్ఞానాన్ని కలిగియుండాలి, ఎందుకంటే చట్టాలకు అనుగుణంగా పర్యవేక్షించుటకు బాధ్యత వహిస్తారు.



న్యాయమూర్తి ఒక సాధారణ మనిషి గనుక అతని తీర్పులో ఎటువంటి తప్పులు లేకుండా చూసుకోవాలి.

అవకాశాలు : ఒక క్రైస్తవ న్యాయమూర్తి సరియైన విధంగా తీర్పు ఇవ్వడానికి మరియు అనేకమందిని పర్యవేక్షణ చేయడానికి అవకాశముంటుంది. వారు కేవలము న్యాయాలయము మాత్రమె ప్రభావితము చేయకుండా పోలీస్ చర్యలను, పాఠశాలలను, బహిరంగ సంస్థలను కూడా ప్రభావితము చేయవచ్చును.

అవన్నియు దేవునికి చాలా ప్రాముఖ్యమైనవే, కావున న్యాయమూర్తి తన విషయమై ఎక్కువ శ్రద్ధను కనుపరిస్తే అంతే ఎక్కువగా మంచి పనులను అనేకుల క్షేమార్థమై చేయవచ్చును.

## ప్రశ్నలు మరియు జవాబులు

1. మతం అని అంటే ఏమిటి?

బైబిలునందున్న ఆజ్ఞలు అక్షరార్థముగా వెంబడించే ప్రజలను సూచిస్తున్నది, ఈ కథనాంశ భాగములోనైతే, ఇతరులపై తప్పుడు ఆరోపణలు వేయడానికి వారి తెలివిని మాత్రమే ఉపయోగించాలనుకుంటారు గానీ అదేవిధంగా ఆ ఆజ్ఞలను తమకు అన్వయించుకోవాలని ఇష్టపడరు. సాధారణముగా మనం కూడా అదే విధంగా ప్రవర్తిస్తూ ఉంటాం, మనం చేయని వాటిని ఇతరులు చేయమని అడుగుతూ ఉంటాం.


2. అపరాధి శిక్షించబడాలి కదా?

మనం దీనిని సాధారణముగా చూసినట్లయితే, పాపము చేసిన ప్రతి వ్యక్తి శిక్షించబడాలి. అయితే యేసు మనకున్న ఆలోచనలను మార్చి వేస్తాడు. వ్యభిచారములో పట్టబడిన స్త్రీని ఆయన వద్దకు తీసుకొని వచ్చినప్పుడు, ఆమె పాపము చేసియున్నదని తెలిసినప్పటికిని ఆయన ఆమెను అపరాధియని తీర్పు తీర్చలేదు (యోహాను.8:1-11). “పాపం చేయనివాడు మొదట ఈమె మీద రాయి వేయుడి” ఆమెపైన తప్పును ఆరోపించిన వారందరితో యేసు అన్నాడు. ఈ సన్నివేశం మనకు పాపము చేసినవారిపట్ల మనం చట్టపరంగా ఉండనవసరంలేదని చూపించుచున్నది. ఎందుకంటే మనం కూడా ఒకరోజున అదే పరిస్థితిని కలిగియుండవచ్చును.


3. నాకు ఎప్పుడైనా అపరాధ భావము కలిగినప్పుడు నేను ఏమి చేయాలి?

మనం తప్పు చేశామని ఎప్పుడైనా మనకు అనిపించినప్పుడు, మనం అపరాధ భావాన్ని కలిగియుంటాం; ఇది మంచి భావన అని మనం చెప్పవచ్చు, ఎందుకంటే మనం తప్పు చేశామని మనల్ని మనం గుర్తిస్తున్నాం. ఆ పరిస్థితినుండి ఏదైనా పాఠాన్ని నేర్చుకోవడమే సరియైన విషయం మరియు విభిన్నంగా నడుచుకోవడమే. ఇంకొకమారు అదే విధమైన పరిస్థితి వచ్చినప్పుడు, క్షమాపణ పొందాలి లేక ఆ పరిస్థితిని సరిచేసుకోవాలి. 1 యోహాను పత్రికను చదవండి.

## ప్రశ్నలు మరియు జవాబులు






## ఆట

*హలో హలో*



పాల్గొనువారు నిలువబడి, వృత్తాకారములో నిలువబడాలి. అలా పిల్లలు నిలువబడినప్పుడు, పిల్లల వెలుపల ఒక విద్యార్థి పరుగెత్తాలి, అలా పరిగెడుతూ ఎవరినైనా ఒకర్ని భుజం మీద తట్టాలి. ఆ పిల్లవాడు విరుద్ధమైన దిక్కులో ఆ పిల్లల చుట్టూ నడవాలి, ఇది ఎప్పటివరకు అనంటే ఇద్దరు వ్యక్తులు ఎదురుబదురు నిలువబడునంతవరకు నడవాలి. వారు పేర్లను చెప్పుకుంటూ మూడు మార్లు శుభాకాంక్షలు చెప్పుకోవాలి. ఆ తరువాత వారిద్దరూ వారు ఖాళీ దొరికేంత వరకు ఆ పిల్లల చుట్టూ విరుద్ధ దిక్కులో పరిగెత్తాలి. పిల్లలు చుట్టూ పరిగెత్తుతూ ఉన్నప్పుడు ఎవరైతే ఆగిపోతారో వారు ఆగిపోతారు, చివరి వరకు ఎవరైతే పరిగేడుతారో వారే గెలుపొందుతారు.




## హోం వర్క్ (ఇంటి వద్ద చేసే పని)

ఈ వారములో ఎవరైనా మీ మీద తప్పుగా ఆరోపణ చేస్తే, మిమ్మును మీరు రక్షించుకొనుటకు ప్రయత్నము చేయవద్దు. అతను తప్పు చేశాడని, ఆ తప్పును ఆ వ్యక్తి గుర్తించునట్లుగా దేవునికి ప్రార్థన చేయండి. ఒకవేళ ఆ వ్యక్తి తన తప్పును గుర్తెరగకపోయినట్లయితే, దేవుడే ఒక మంచి సమయములో కార్యము చేస్తాడు.

# మరణములో జీవము

09

**యేసు సిలువకు వేయబడుట : మత్తయి.27:27-31, 45-54**



## నాటిక (భాగము 1)

ప్రతినిధి ఒక ప్రశ్నతో ప్రవేశిస్తాడు. తను ఎప్పుడూ కోప పడుతూ ఉండేవాడు, అనేకమార్లు తన సహోదరి చికాకు పెట్టినప్పుడెల్లా తన సహోదరి మీద కోపపడేవాడు. అతను చాలా దిగులుపడేవాడు ఎందుకంటే అతను రక్షణ పొందటానికి ప్రార్థించడమే మరిచిపోయాడు లేక సరిగ్గా ప్రార్థన చేయడమే మరిచిపోయాడు. దేవుడు తన ప్రార్థనను నిజంగా వెంటాడా? అతను క్షమాపణ కొరకు అడగ మునుపు తన సహోదరిపట్ల కోపముతో స్పందించినప్పుడు ఏదైనా జరగకూడనిది జరిగితే అప్పుడు ఏమి చేయాలి? నాయకుడు తనను ఆదరిస్తాడు, ప్రతినిధి యేసును అంగీకరించిన రోజులను జ్ఞాపకము చేసుకున్నాడని మరియు యేసు భూత, వర్తమాన పాపముల కొరకు చెల్లించవలసిన క్రయధనమును చెల్లించాడని చెప్పాడు. యేసు సిలువ మీద చనిపోయిన సంఘటనను చూసి వచ్చేంతవరకు ప్రతినిధి సంపూర్ణముగా ఒప్పుకోలేదు.

## పాఠం

సైనికులు యేసును హేళన చేశారు, ఆయనను కొట్టారు మరియు ఆయనను చెక్కతో చేయబడిన సిలువ మీద మేకులు కొట్టి, వ్రేలాడ దీశారు. సిలువ మీద జరిగిన మరణం చాలా నిదానంగా, బాధాకరంగా, భయంకరమైన విధంగా జరిగింది. ఇది చాలా దారుణమైన సంఘటన. లోకమంతా కదలిపోయిన చాలా శక్తివంతమైన సంఘటన ఇది! ఇది ఒక ప్రాముఖ్యమైన ఆత్మీయ సంఘటనని మరియు యేసు దేవుని కుమారుడని అన్యులైన ప్రజలు కూడా గుర్తించారు. దేవాలయములోని పరిశుద్ధ స్థలానికి మరియు అతి పరిశుద్ధ స్థలానికి మధ్యనున్న తెర చినిగిపోయింది గనుక మనమిక మీదట నేరుగా తండ్రియైన దేవునితో ముఖాముఖిగా మాట్లాడే అవకాశం దొరికింది! మనకున్న అపరాధము దేవునినుండి దూరముగా ఉంచలేదు, ఎందుకంటే ఆయన మనకు ఆయన నీతిని ఒక ఉచితమైన వరంగా ఇచ్చివేసియున్నాడు. మనం ఇక మీదట ఒంటరిగా విడువబడినవారము కాదు గానీ శాశ్వతముగా ఉండే దేవుని కుమారులు మరియు దేవుని కుమార్తెల ఆయన కుటుంబములోనికి ప్రవేశించవచ్చును. ఎందుకంటే ఆయన మరణాన్ని జయించాడు మరియు ఆయన అంతిమ అధికారాన్ని, శక్తిని పొందుకొను కృపను అందరికి ప్రసాదించాడు.

ఎంతోమంది భక్తిపరమైనవారు ముందుకు వచ్చినా, వారందరూ నీతిమంతులుగా పరిగణించబడిన, వారు తమంతటికి తాము సంపాదించికొనిన ఆధిక్యత కాదు గానీ వారందరూ యేసు సిలువ మీద చేసిన కార్యము ద్వారానే

రక్షించబడియున్నారు. ఇదే యేసు మనందరికొరకు శాశ్వతముగా చేసిన నిస్వార్ధపూరితమైన గొప్ప కార్యము! మనం ప్రతీది చేయలేము గానీ యేసు మనకొరకు చనిపోయాడనే వరాన్ని అంగీకరించాలి మరియు యేసు మన ప్రభువని, రక్షకుడని స్వీకరించాలి!

## కంఠత వాక్యం

*యెషయా.53:5* "కానీ ఆయన మన తిరుగుబాటు చేష్టల వలన గాయపడ్డాడు. మన పాపాలను బట్టి ఆయన్ని నలగగొట్టడం జరిగింది. మనకు శాంతి కలిగించే శిక్ష ఆయనమీద పడింది. ఆయన పొందిన గాయాల వలన మనం బాగుపడ్డాం. "

## నాటిక (భాగం 2)

వారు వెనకటి కాలానికి వెళ్లి, తిరిగి వచ్చినప్పుడు, వారు తిలకించి చూసి వచ్చినవాటి విషయములో బృందమంతా ఆశ్చర్యానికి గురవుతూనే ఉన్నారు. యేసు వెళ్ళిన శ్రమలను గూర్చి, ఆయన సైనికులచేత ఎలా కొట్టబడ్డాడో వారు మాట్లాడుకున్నారు. ఆ తరువాత వారు ఆయన సిలువలో వ్రేలాడబడిన తీరు గూర్చి, ఆయన చనిపోయినప్పుడు అంతటా కమ్మిన చీకటిని గూర్చి మాట్లాడుకున్నారు. "సమాప్తమైనది" (యోహాను.19:30) అని యేసు ఎలా చెప్పాడో అనే విషయమును గూర్చి, ఆయన ఆ మాటను చెప్పినప్పుడు ప్రతినిధి చేసిన పాపములన్నిటి గూర్చి కూడా ఆయన మాట్లాడియున్నాడనే విషయాన్ని ఎలా గ్రహించాడనే విషయమును గూర్చి ప్రతినిధి వారితో చెబుతాడు! "సమాప్తమైనది" అని ప్రతినిధి మరల మరల చెబుతూ ఆశ్చర్యపోతాడు! ఈ సమయములోనే నాయకుడు మరియు పరిశోధకురాలు ఇద్దరు జరిగిన భూకంపమును గూర్చి, రాళ్లు విరిగిన పడినదానిని గూర్చి మరియు చనిపోయినవారు తిరిగి బ్రతికి వచ్చిన తీరును గూర్చి మాట్లాడుకుంటారు.

## న్యాయం

మనం ఎవరికైనా అతి ప్రాముఖ్యమైన పని చేయవలసి వస్తే అది వారికి యేసు కథనాన్ని చెప్పడమే, మరియు మనం జీవించాలని ఆయన తన ప్రాణాన్ని పణంగా ఎలా పెట్టాడో తెలియజేయడమే!

## జీవిత చరిత్ర (కాపలదారుడు)


సంరక్షణకు సంబంధించిన సేవలను అందించే వ్యక్తిని కాపలాదారుడు అని పిలుస్తారు. ఇటువంటి ఉద్యోగము విషయమై అనానుకూల గంటలలో చేయవలసి వస్తుందని, అనేకమార్లు విసిగిపోయే పరిస్థితి ఏర్పడుతుందని కూడా చెప్పవచ్చు.

కొన్ని వర్తకాలలో మరియు కొన్ని వృత్తులలో, మామూలు గంటలలో బయట పనిచేసే వ్యక్తిని కాపలాదారుడు (గార్డ్) అని పిలుస్తారు.

బాధ్యతలు : సాధారణముగా సంస్థలు పని వేళల్లో కాపలదారులను కలిగియుంటారు. మరికొంతమంది వారు కంపెనిలను మూసి వేసిన తరువాత కాపలాదారులను కలిగియుంటారు. మూసివేయబడిన వాటికి ఎక్కువ గంటలను ఒంటరిగా వెచ్చించవలసివస్తుంది, ప్రతి శబ్దానికి చురుకుగా స్పందించాలి, క్రొత్తవారి కదలికలను కనిపెడుతూ ఉండాలి.

అవకాశాలు : క్రైస్తవ కాపలాదారుడు ప్రజలను మరియు కంపెని ఉపకరణాలను బాగుగా కాపలా కాయడానికి అవకాశం ఉంది. కాపలాదారుడు ప్రజలను చాలా చక్కగా పలకరించవచ్చును గానీ చేయకూడని కొన్ని ప్రత్యేకమైన పనులు చేయాలనే ఒత్తిడికి గురి కాకుండా చూచుకొనండి. నిజాయితిగా ఉండడం అనేది చాలా ప్రాముఖ్యం. దయగలిగి ఉండాలి గానీ మీరు మీ ఉద్యోగ ధర్మానికి తగినట్లుగా ఉన్నారని ఎవరైనా చెప్పినప్పుడు వారిని నమ్మవద్దు.

## ప్రశ్నలు మరియు జవాబులు




1. మనమందరం దేవుని పిల్లలమా?


మనమందరం దేవుని సృష్టి అని చెబితే బాగుంటుంది. ఎందుకంటే మనమందరం దేవుని పిల్లలం అనే మాట కొంచెం తికమకకు గురి చేస్తుంది. మనం దేవుని పిల్లలం కావాలంటే మనం తప్పకుండ యేసు క్రీస్తును రక్షకుడని మరియు ప్రభువు అని ఒప్పుకోవాలి. “యోహాను.1:12” వచనాన్ని చదవండి. మన హృదయాలను దేవునికి ఇచ్చి, దేవుని కొరకు జీవించినప్పుడు మాత్రమె మనం ఆయన పిల్లలమని పిలువబడుటకు ఆస్కారము ఉంటుంది. ఇది కాకుండా వేరొక మార్గము లేదు.


2. యేసు తన ప్రాణమును నాకెందుకు పెట్టాలి?

ఎందుకంటే ఆయన నిన్ను ప్రేమించుచున్నాడు. ఇది దేవుని ప్రేమకు గురుతైయున్నది, ఆ ప్రేమకు మనం అర్హులము కాదు. యోహాను.3:16 వచనమును చదవండి, “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా తన అద్వితీయ కుమారుని మనకిచ్చెను” అని గమనించండి. దేవుడు తాను సృష్టించిన ప్రజలను ప్రేమించాడు, ఆయన ఏకైన ప్రియ కుమారుడైన యేసును మనకివ్వాలని ఆయన నిర్ణయించుకున్నాడు; తన కుమారుని మరణము ద్వారా మనమందరం రక్షించబడుతాం. ఆయన రక్తం మన తప్పిదములను కప్పుతాయి గనుకనే దేవుడు మనలను తన పిల్లలనుగా చూచుచున్నాడు. యేసు అద్వితీయ కుమారునిగా (దేవునికి పుట్టిన కుమారుడిగా) ఇక్కడనుండి వెళ్ళాడు; మొదటి లేక ప్రథమ ఫలంగా ఉండటానికి వెళ్ళాడు (గొప్ప స్వాస్థ్యమును పొందుకునే వ్యక్తి). మన ఎల్లప్పుడూ జ్ఞాపకం చేసుకోవలసిన త్యాగామిది, ప్రేమ ఇది. అందుచేతనే ఈ గొప్ప విషయాన్ని మీ స్నేహితులతోను మరియు కుటుంబముతోనూ పంచుకోవడం చాలా ప్రాముఖ్యం.


## పద వినోద జవాబులు







## ఆట



***ముగ్గురి ముగ్గురిలో***

ఉపాధ్యాయులు విద్యార్థులను ముగ్గురు ముగ్గురు ఉండే గుంపులుగా చేయండి. ప్రారంభ గీతను గీసి, వారిని ఆ గీత మీద నిలువబెట్టాలి. ఉపాధ్యాయులు సైగ చేసినవెంటనే, గీత మీద నిలువబడినవారు వెంటనే పరుగెత్తాలి, ముందు ఉంచిన గురి వైపుకు వెళ్లి, తిరిగి వచ్చి, తన గుంపులోని సభ్యుడికి తన చేతిని ముట్టించాలి, ఆ రెండవ విద్యార్థి, మూడవ విద్యార్థి కూడ చేయాలి. ఇప్పుడు ముగ్గురు ఆ గురి వద్దకు పరుగులు తీసి, మరల గీత వద్దకు వచ్చి నిలువబడాలి. ఏ గుంపువారైతే ముందుగా వచ్చి గీత మీద మొదట నిలువబడుతారో, వారే గెలుపొందుతారు.




## హోం వర్క్ (ఇంటి వద్ద చేసే పని)

యేసు సిలువకు వేయబడినప్పుడు ఆయన అనుభవించిన శ్రమలను గూర్చి మరియు ఆయన మీకు ఇచ్చిన రక్షణ అనే వరమును గూర్చి మీరు తెలుసుకున్నప్పుడు మీరు ఏమనుకున్నారనే విషయాలను గూర్చి మీరు నమ్మినవారితోను లేక మీ తల్లిదండ్రులతోనూ పంచుకొనండి.

# దుర్మార్గుడు రక్షించబడుట

10

**సిలువ మీద దొంగ : లూకా.23:32-33, 39-43**



## నాటిక (భాగం 1)

పరిశోధకురాలికి చాల దూరములో నివసించే ఒక బంధువు ఉన్నారు, ఈ బంధువు చనిపోయారు. ఈమెకు తన బంధువుపై మక్కువ ఉన్నది. ఎందుకంటే అతను తన జీవితమంతా దేవునిని అనుసరించలేదు, అయితే ఆమె తండ్రి తనను చూచుటకు వెళ్ళాడు, చివరి క్షణాల్లో అతనికొరకు ప్రార్థన చేశాడు. ఇలా జరిగిపోయినందున ఆమె ఏమి ఆలోచించాలో అర్థం కానటువంటి పరిస్థితి. తరువాత ఏమి చేయాలో అనే విషయం మీద చర్చించుటలో భాగంగా వారు వెనక్కి వెళ్లి యేసు సిలువ సందర్భాన్ని చూడాలని నిర్ణయించుకుంటారు, ఎందుకంటే ఆ కొంచెం సందర్భములో చూడడానికీ ఎంతో విషయం ఉంది. వారు మొట్ట మొదటిగా వెళ్ళినప్పుడు ఒక ప్రాముఖ్యమైన ఒక సంభాషణను నాయకుడు పట్టుకున్నాడు. యేసు శ్రమలను మరల వెళ్లి చూడడం కొంచెం బాధాకరమైనప్పటికిని, వారు తిరిగి వెనక్కి వెళ్లి చూడాలని నిర్ణయించుకున్నారు మరియు వారు వెళ్లి ఒక సురక్షితమైన స్థలములో నిలువబడి, వినడానికి సిద్ధంగా ఉన్నారు.

## పాఠం

లూకా.23:32,33,39-43 వచనాలను చదవండి

యేసు సిలువలో మరణించినప్పుడు, ఇద్దరు నేరస్తులను కూడా చంపారు. ఆ ఇద్దరి నేరస్తులలోని ఒకరితో యేసు చాలా స్వల్ప సంభాషణను జరిగించాడు. ఈ దొంగ (లేక, నేరస్తుడు) నన్ను జ్ఞాపకం చేసుకొమ్మని యేసుకు మనవి చేశాడు. పరదైసులో యేసుతోపాటు అతను కూడా ఉంటాడని యేసు ఆ మనిషితో చెప్పాడు. మరల ఇక్కడ మనం చూసినట్లయితే, యేసు ఇంత ఘోరమైన పరిస్థితిలో కూడా ఇంకొకరితో మాట్లాడుటకు తన సమయాన్ని మరియు ప్రయాసను వెచ్చిస్తున్నారు.

సిలువలో మరణించేంత శిక్షను పొందే నేరాలను దొంగ ఏమి చేశాడో తెలియదు. అలాగే, మనం చేసిన తప్పులు ఇక్కడ ముఖ్యం కాదు, ఎందుకంటే యేసు యొక్క పరిపూర్ణమైన సమర్పణ ఇతర వాటన్నిటికంటెను చాలా శక్తివంతమైనది. యేసుతోపాటు మనం నిత్యజీవాన్ని కలిగియుండుటకొరకు ఆయన మనకొరకు తన ప్రాణాన్ని ఉచితంగా ఇచ్చాడు! యేసు ద్వారా మన పాపములనుండి మనమందరం ఎలా రక్షించబడుచున్నామో చెప్పడానికి ఇది చాలా సులువైన నేరుగా ఉండే చిన్న వివరణ.

## కంఠత వాక్యం

రోమా పత్రిక *10:11* "ఆయనలో నమ్మకం ఉంచిన వారెవరూ సిగ్గుపడరు" అని దేవుని వాక్కు చెబుతున్నది.

## నాటిక (భాగం 2)

వారు తిరిగి వచ్చిన తరువాత, పరిశోధకురాలు ఉపశమనం పొంది, యేసుతోపాటు మరణించిన దొంగవలె ఎవరున్నా రక్షణ పొందుతారని, దొంగను ఆహ్వానించినట్లుగా అతనిని యేసు పరదైసులోనికి ఆహ్వానిస్తాడని సంతోషపడుతుంది. ప్రతినిధి భూత, వర్తమాన పాపాలన్నీ సిలువ మీద యేసు మరణించడం ద్వారా కప్పబడియున్నాయన్నట్లుగానే పరిశోధకురాలి బంధువు పాప జీవితమంతా యేసు ద్వారా కప్పబడియున్నది. ఖచ్చితంగా, ఈ జీవితములో యేసుతో జీవించడం, ఆయన ప్రేమను, సంతోషమును, సమాధానమును అనుభవించడం ఉత్తమం మరియు చివరి వరకు అలా ఉండడం చాలా ప్రాముఖ్యం. అయితే, దేవుడు దయాళుడని, యేసు రక్తము చాలా శక్తివంతమైనదని వారు గ్రహించారు.


## న్యాయం

మనం ఎక్కడినుండి వచ్చినవారమో లేక మనం ఏమి చేశామో అనే వాటితో సంబంధము లేకుండా మనం యేసు బహుమానమును ఎలా స్వీకరించగలిగామో, అలాగే ఇతరులు కూడా వారు ఎక్కడివారైనా లేక వారు ఏమి చేసినా యేసు ఇచ్చే ఉచిత బహుమానమును స్వీకరించవచ్చును.

## జీవిత చరిత్ర (గాయకుడు/గాయకురాలు)

గాయకుడు/గాయకురాలు గాయకులు అవ్వడం కొరకు సంగీత విద్యను అభ్యసించి, తమ గానాన్ని వినిపించేవారే గాయకులు. అవును నిజమే, గాయకులు పాడడానికే ప్రతిష్టించబడ్డారు, అయితే వారు పాటలు పాడునప్పుడు వారికి తగిన పారితోషికం పొందుకుంటారు.

బాధ్యతలు : గాయకులు తమ స్వర పేటిక క్రమశిక్షణను ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలి, అభ్యాసం చేసుకోవాలి. ఇలా చేయుట ద్వారానే వారు తమ పోషణ కొరకు సంపాదన పొందుకుంటారు. గాయకులు ప్రసిద్ధి చెందినవారైతే ఎల్లప్పుడూ దేవునికే మహిమ చెల్లించాలి మరియు సంగీతముతో మనం ఒకర్నొకరం ప్రోత్సహించుకోవాలి. 1 కొరింతి.14:26.



అవకాశాలు : క్రైస్తవ గాయకులకు కేవలం సంగీతమును గూర్చిన జ్ఞానం కలిగియుంటే సరిపోదు గానీ దేవుని లోతైన సంబంధాన్ని కూడా కలిగియుండాలి. వారు దేవునిచేత ఉపయోగించబడే పరికరంగా మారాలి, విశేషంగా దేవుని ఆరాధించుటలో సంఘముతో కలిసినప్పుడు ఎక్కువగా బాధ్యత కలిగి సహకరించాలి.

ప్రస్తుతం సామాజిక మాధ్యమముతో మీరు గాయకలుగా పేరు సంపాదించుకోవడానికి చాలా సులువు, మరియు ఆ విధంగా అనేకులు పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. గాయకులూ దేవుని సన్నిధిని అనుభవించవచ్చును

మరియు ఆయన సన్నిధిని ఇతరులు కూడా అనుభవించునట్లు వారికి సహాయపాడుటకు దేవునిచేత ఉపయోగపడవచ్చు.

## ప్రశ్నలు మరియు జవాబులు

1. క్రీస్తును నా రక్షకుడిగా స్వీకరించినంత మాత్రాన నేను రక్షణ పొందుతానా?


అవును ఇది చాలా సులువు. నిజమైన భావముతో స్వీకరించినట్లయితే, మీ జీవితానికి ఆయన ప్రభువని మీ క్రియలతో మీరే చూపిస్తారు. మీరు రక్షించబడియున్నారని చూపించే ఆ క్రియలు ప్రతియొక్కరికి విభిన్నముగానే ఉంటాయి, మరియు కొన్నిమార్లు మార్పు క్రమేపి వస్తుంది. మరికొన్ని సందర్భాలలో తక్షణమే క్రియలలో కనబడుతాయి. ఒకసారి కొన్ని ప్రయోజనాలను పొందుకోవడానికి లేక బహుమానమును పొందడానికి యేసును రక్షకునిగా కలిగియుంటారు, ఇది నిజమైన మార్పు కాదు.


2. సిలువ మీద దొంగ తన తప్పులను కలిగియున్నప్పటికిని రక్షించబడుటయనునది న్యాయమేనా?

దొంగ తనను తాను తగ్గించుకోవడమును గుర్తించాడు, యేసు పక్షాన నిలుచున్నాడు. కాబట్టి దొంగ తన తప్పుల విషయమై పశ్చాత్తాపపడినట్లు చూపించుచున్నది, మరియు ఎటువంటి వ్యక్తియైనా నిజాయితిగా మార్పు కలిగియున్నాడని చెప్పగల సమర్థుడు యేసు. రక్షణ ఎలా కలుగుతుందని మనం నిర్ణయించలేమని గుర్తుంచుకోవాలి, అయితే రక్షణను గూర్చి మనం నేర్చుకొనవలసిన విషయాలను నేర్చుకొనుటకు మనం బైబిలు చదవాలి.

## పద వినోద జవాబులు






## ఆట

***కడపటివారు మొదటివారవుతారు***



పాల్గొనేవారందరూ ఆరంభ గీత మీద నిలుచుంటారు. ఉపాధ్యాయులు సైగ చేసినప్పుడు, మెల్లగా అడుగులు వేస్తూ "పరుగెత్తుకుంటూ" వచ్చే విధంగా రావాలి. ఎంత మెల్లగా నడిచి గురిని చేరుకుంటారో వారే ఈ ఆటలో గెలుపొందుతారు.






## హోం వర్క్ (ఇంటి వద్ద చేసే పని)

దేవుడు మీకు సహాయము చేసేందుకు ఉపయోగించుకునే వాటిని, మీరు నమ్మేవాటిని పట్టి చేయండి. వీటి విషయమై ఇతరులతో మాట్లాడండి. మీరు చేసిన పట్టిక చివరిలో, "ఆయనయందు విశ్వాసముంచు వాడెవడును సిగ్గుపడడని లేఖనము చెప్పుచున్నది" రోమా.10:11 వచనమును వ్రాసుకొనండి.

# చెడు దినము శాశ్వతమైన మంచిరోజుగా మారుతుంది 11



**యేసు పునరుత్థానం : మత్తయి.27:57-61, 28:1-10, లూకా.24:36-48.**

## నాటిక (భాగం 1)

ప్రతినిధి ఈ రోజు కంగారు కంగారుగా లోపలికి వస్తాడు. యేసు మనకొరకు ఎందుకు చనిపోవాలి? తన బృందాన్ని అడుగుతాడు. మనమేమో బ్రతికాము, అయితే ఆయన చనిపోయాడు కదా? యేసు చనిపోలేదని నాయకుడు అతనికి చెబుతాడు. అవును ఆయన చనిపోయాడని ప్రతినిధి స్పందిస్తాడు ఎందుకంటే వారు రెండుమార్లు వెనక్కి వెళ్లి, యేసు చనిపోయిన సంఘటనను చూశారు! అతను కళ్ళారా చూశాడు, యేసు ఎలా చనిపోకుండా ఉంటాడు? నాయకుడు వారితోపాటు తిరిగి వెనక్కి వెళ్ళడానికి చాలా ఆసక్తి కలిగియున్నాడు గానీ నాయకుడు ప్రతినిధికి జవాబు చెబుతాడు, ఎందుకంటే తనే కళ్ళారా ఆ సంఘటనను చూడాలని.

## పాఠం

మత్తయి.27:57-61 వచనాలను చదవండి.

యేసు అనుచరులందరూ ఇంతటితో ముగిసిపోయిందని అనుకున్నారు. వారు నిరాశ చెందారని చెప్పడం ఒక పెద్ద అర్థంలేని మాట.

యేసు అనుచరులకు ఇది ఎంత భయానకమైన మాట. యేసు మెస్సయ్యా అని, ఆయన వచ్చి, ఇశ్రాయేలీయులను రక్షిస్తాడని పెద్ద ప్రవక్తలు చెప్పిన మాటను వారు నమ్మారు. అనేకులు తమ ఉద్యోగాలను వదులుకొని, యేసును వెంబండించడానికి తమ కుటుంబాలను కూడా విడిచిపెట్టుకున్నారు. ఇప్పుడు, యేసు మరణించాడు, వారి కలలన్నియు యేసుతోనే ఉన్నాయి...

మత్తయి.28:1-10 మరియు లూకా.24:36-48 వచన భాగాలను చదవండి.

ఇది ఎంత గొప్ప ఆశ్చర్యం! యేసు చెప్పింది నిజమే! యేసు సజీవుడు! తరువాతి కొన్ని రోజులలో, వందలాది మంది ప్రజలకు యేసు సజీవుడనే విషయాన్ని తెలియజేసియున్నాడు. వారు ఎంత సంతోషంగా ఉంటారో కదా!

కొన్నిమార్లు మనం యేసును చూడవలసిన అవసరత ఉన్నది. పరిస్థితులన్ని క్లిష్టతరంగ ఉన్నప్పుడు, తనను తానె ప్రత్యక్షపరచుకోవాలని మనం ఆయనే ప్రార్థించాలి, ఆ తరువాత ఆయన కొరకు వేచియుండాలి మరియు మన జీవితాలలో మరియు మన చుట్టూ ఉన్నటువంటి వారి జీవితాలలో ఆయన శక్తి పనిచేయనివ్వాలి.

యేసు ముందుగానే తన మరణ, పునరుత్థానములను గూర్చి చెప్పియున్నాడు!! ఆయన తన గొప్ప శక్తిని కనుపరచుకొనియున్నాడు, సందేశాలన్నిటిని తీసివేసియున్నాడు, మరియు మనం ఆయనను విశ్వసించాలి మరియు మన జీవితాలన్నిటిలో ఆయనను అనుసరించాలి.

## కంఠత వాక్యం

*హెబ్రీ.11:1* "విశ్వాసం అంటే ఒక వ్యక్తి నమ్మకంగా ఎదురు చూసే వాటిని గూర్చిన నిశ్చయత. కంటికి కనిపించని వాటి ఉనికి గూర్చిన నమ్మకం."

## నాటిక (భాగం 2)

వారు వెనుదిరిగి వచ్చినప్పుడు, వారందరూ చాలా చాలా సంతోషముగా ఉన్నారు, విశేషంగా యేసు మరణమునుండి తిరిగి లేచాడని ముందుగా నమ్మని ప్రతినిధి చాలా సంతోషంగా ఉన్నాడు! యేసు ఎలా సమాధి చేయబడ్డాడు, ఉదయాన్నే ఆ స్త్రీ వెళ్ళిన విధం, దూత మాట్లాడిన విధమును గూర్చి వారు చర్చించుకుంటారు... అయితే ఒక వ్యక్తి స్త్రీని సమీపించినప్పుడు, ఆయన ఎవరో కాదు యేసు అని వారు తెలుసుకోవడం వారికి నచ్చిన భాగం! శిష్యులందరు గదిలోనికి వెళ్లి, తలుపులు వేయకముందు వారు ఎంత జాగ్రత్తగా వెళ్ళవలసి వచ్చిందో వారు చర్చించుకుంటారు, ఆ తరువాత యేసు ఎలా ఆ గదిలోనికి ప్రత్యక్షమయ్యాడో అనే విషయాలను గూర్చి చర్చించుకుంటారు! ఇలా జరగడానికిగల అర్థం ఏమిటి, ఒకరోజు యేసువలె తాను క్రొత్త శరీరమును ధరించుకొనుటను గూర్చి, ఉన్నపళంగా అక్కడక్కడ ప్రత్యక్షమవ్వడం, అతనికి చికెన్ ఇష్టమైన చేపలను తినడమును ఊహించుకొని చాలా ఆశ్చర్యపోతాడు. మన క్రొత్త శరీరాలు ఎలా ఉండబోతాయో తెలియదు గానీ అవి తప్పకుండగ మంచివిగానే ఉంటాయని నాయకుడు ప్రతినిధి మాటలకు స్పందించి చెబుతాడు!


## న్యాయం

కొన్నిమార్లు ప్రతియొక్కరు నిరుత్సాహమునకు గురవుతారు. బాధలో ఉన్నటువంటి మన స్నేహితులతో దుఃఖించడం మంచిదే గానీ మన మంచి దేవుడు చెడు పరిస్థితులలోనుండి మంచిని చేస్తాడని వారికి జ్ఞాపకం చేయాలి.

## జీవిత చరిత్ర (మిషనరీ)

మిషనరీ (ప్రేషితోద్యమకారుడు) అనగా దేవుని చేత పిలువబడిన వ్యక్తి మరియు కొన్నిమార్లు వారు తమ దేశమును, తమ సంస్కృతిని వదిలి మరొక స్థలానికి వెళ్ళవలసియుంటుంది.

మిషనరీలు ప్రజలను తమ మతములోనికి బలవంతముగా మార్చివేస్తారని నమ్ముతారు, అందుచేతనే, అనేక దేశాలలో వారు తమ దేవతలను పూజించే



స్థలాలో మిషనరీలకు ప్రవేశం ఉండదు లేక ముందుగానే ఆ ప్రాంతాలలో నివాసం ఉన్నటువంటి మిషనరీలను అవమానపరిచారు లేక వారిని చంపిన దాఖలాలు కూడా ఉన్నాయి.

బాధ్యతలు : ఒక క్రొత్త ప్రాంతానికి వెళ్ళడానికి, వారు వెళ్లి సేవ స్థలములో క్రొత్త సంస్కృతిని ఎలా అర్థం చేసుకొనుటకు, “అరుదైన” ఆహారాలను తినడం నేర్చుకోవడానికి, వస్త్రధారణ ఎలా ఉండాలో తెలుసుకొనుటకు, ఆ ప్రాంతములోని భాషను తెలుసుకొని, నేర్చుకోవడానికి వారికి తర్ఫీదు అవసరమైయుండును. అయితే, వాటన్నిటికంటే మిన్నగా మీరు ఏ సంస్కృతిలోనైతే ఉంటారో ఆ ప్రాంతములో సువార్తను ప్రకటించడములో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే సువార్త తలుపులు ఆ ప్రాంతములో ఎప్పుడూ తెరుచుకొని ఉండాలి. మీ స్వంత స్థలముకాని చోటు, మీ దేశానికి వెలుపల ఉన్నప్పుడు మీ భావాలను అదుపులో ఉంచుకొనవలసిన అవసరత ఎంతైనా ఉంది.

అవకాశాలు : మిషనరీలు (ప్రేషితోద్యమకారులు) మన దేవునియందలి విశ్వాసమునకు మాదరియైయున్నారు, అనేకమైన క్లిష్ట సందర్భాలలో ఆయన వారిని ఆదుకొనిన విధం, దేవుని శక్తి సువార్త తలుపులు తెరవడం, అనేక జీవితాలను మార్చడం మరియు నమ్మదగినవాడుగా వారి జీవితాలలో ఉండడం మనకు ఎంతో గొప్ప మాదిరి. మిషనరీ అంటే సంపూర్ణముమైన నిబద్ధతతో, భక్తితో ఒక పని కొరకు సమర్పించుకొనిన వ్యక్తి అని చెప్పవచ్చు, మరియు యేసు క్రీస్తు అడుగు జాడలలో నడవడానికిగల ప్రేమను కలిగియున్నవాడు మరియు గొప్ప ఆజ్ఞను నెరవేర్చువాడు.

## ప్రశ్నలు మరియు జవాబులు

1. బైబిలులో చెప్పేదంతా నిజమేనా?


దేవుని వాక్యానికి ఎప్పుడూ అంతమనేది ఉండదు, యేసు క్రీస్తు పుట్టక ముందు అనేక సంవత్సరాల క్రితం చెప్పబడిన సంగతులు నెరవేర్చబడినవి. వ్రాయబడిన వాగ్దానములన్ని ఎలా మన జీవితాలలో నెరవేర్చబడియున్నాయో మనం ఇప్పుడు చూడగలం. మీకు చిన్న విశ్వాసమున్నట్లయితే, ఆ వాగ్దానములన్నియు నెరవేర్చబడుటను మీరు చూడగలరు. మత్తయి.24:35 వచనాన్ని చదవండి, కేవలం నమ్మండి.


2. అనేకమైన క్లిష్ట సందర్భాలలో దేవునికి నమ్మకస్తులుగా ఉండటం ఎందుకు కష్టం అనిపిస్తుంది?

సందేహాలు కలగడం సహజమే గానీ వాటిని అనుసరించకూడదు. ఉదాహరణకు, అనేకమైన క్లిష్ట సందర్భాలలో మీ తండ్రి ఉద్యోగం కోల్పోయినప్పుడు, మీరు తిరిగి పాఠశాలకు వెళ్ళవలసివచ్చినప్పుడు, లేక మీ తల్లి కోవిడ్ వైరస్సుతో బాధపడినప్పుడు, మీరు మీ హృదయమందు విశ్వాసము కలిగియున్నట్లయితే దేవుని వాక్యము మిమ్ములను రక్షిస్తుంది. యేసు సిలువ మీద చనిపోయినప్పుడు, శిష్యులు ఎలా ఆలోచించి ఉంటారో ఒకమారు ఊహించుకొనండి. వారు నమ్మినది, వారి నిశ్చయత, వారి నిరీక్షణలన్నియు అలా ఆవిరైపోయి ఉంటాయి కూడా, అయితే ఆయన నమ్మడానికి ఆయన మాటలే సహాయము చేశాయి.

## పద వినోద జవాబులు







## ఆట

***నీలం మరియు ఎరుపు***



ఉపాధ్యాయులు రెండు గుంపులను చేస్తారు, ఒక గుంపు ఎరుపు రంగును కలిగియుంటారు, మరియొక గుంపు "నీలం" రంగును కలిగియుంటారు. రెండు గుంపులను ఒకరికి ఎదురుగ మరియొకరిని నిలువబాదుతారు. ఉపాధ్యాయులు నియమాలను అందిస్తారు. ఉదాహరణకు, "ఎరుపు" రంగు అని ఉపాధ్యాయులు పిలిచినప్పుడు, వారు ఆ ఉపాధ్యాయుని వెనుక ముందుగానే ఉంచిన షెల్టర్ దగ్గరికి వెళ్తారు. ఎరుపు రంగును కలిగినవారు నీలి రంగును కలిగినవారిని పట్టుకుంటే, నీలి రంగు కలిగినవారు ఎరుపు రంగుకు మారి, ఎదుటి గుంపులో చేరుతారు. ఎదుటి గుంపునుండి ఎంతమందినైతే తమ గుంపులోనికి చేర్చుకుంటారో వారే ఈ ఆటలో గెలుపొందుతారు.




## హోం వర్క్ (ఇంటి వద్ద చేసే పని)

రాత్రి భోజనం సమయములో సంఘు సహవాసములో మీరు చేసిన పరిచర్యలో మీరు పొందిన అనుభవమును మీ కుటుంబముతో పంచుకొనండి. పంచుకోవడానికిగల కారణం ఏమిటో చెప్పండి.

# విచిత్రమైన విశ్వాసి

12

**సౌలు నమ్ముట : అపో.కార్య. 9:1-20**



## నాటిక (భాగం 1)

దేవుడు నన్ను రక్షించడానికి నన్నెందుకు ఎన్నుకున్నాడు? అని ఈ రోజు ప్రతినిధి ఆశ్చర్యపోయి వస్తాడు. అతను క్రైస్తవ కుటుంబమునుండి రాలేదు, మరియు దేవునిని గూర్చి ఆతనికి కొంచెం మాత్రమె తెలుసు. ఉత్సాహంగా ఉండగా, అతను రక్షణ పొందక మునుపు ఎన్నో తప్పుడు పనులు చేసినప్పటికిని, దేవుడు అతనిని రక్షిస్తాడని మరియు ప్రజలందరిలో తనకి సహాయము చేస్తాడని తను కలవరపడుతూ ఉంటాడు. దేవుడు రక్షించిన ఒక వ్యక్తిని చూసి వద్దామని నాయకుడు సలహా చెబుతాడు. వారు సౌలును (పౌలును) కలవడానికి వెళ్తారు.

## పాఠం

యేసును సిలువకు వేసిన తరువాత కూడా, ప్రజలు యేసును నమ్మకుండా మత సంబంధ నాయకులు అడ్డుకున్నారు. క్రైస్తవులను హింసించుట ద్వారా దేవుడు కోరుకోనిన సేవను చేస్తున్నాడని అనుకొని, క్రైస్తవులను హింసించిన మత నాయకుడే సౌలు అనే పేరుగల వ్యక్తి.

అపో.కార్య.9:1-22.

అననియ అనే వ్యక్తి దేవుని నడిపింపుకు లోబడే గొప్ప విశ్వాసమును కలిగియున్నవాడు మరియు క్రైస్తవులను హింసించే సౌలు దగ్గరకు వెళ్తాడు. అయితే, జరిగిన కొన్ని అద్భుతమైన ఫలితాలను చూడండి! యేసు సౌలును సంధించుట ద్వారా తన జీవితమంత మారిపోయింది. సౌలు అనబడిన పౌలు ప్రజలను హింసించడానికి కోపోద్రేకుడై వెళ్లి, దేవుని ప్రేమను గూర్చి ఇతరులకు చెప్పే వ్యక్తిగా మారిపోయాడు. యేసును గూర్చి ప్రజలకు చెప్పాలని ప్రపంచమంతా యాత్రలు చేశాడు. ఆయన అనేక స్థానిక సంఘాలను స్థాపించాడు, చరిత్రలో క్రైస్తవులను ప్రభావితం చేసే వ్యక్తిగా మిగిలిపోయాడు. పరిశుద్ధ గ్రంథములో పౌలు వ్రాసిన మాటల ద్వారా అనేకులను దేవుడు రక్షించగలడనే విధంగా దేవుడు పౌలును సంతోషంగా ఉన్నాడు!

యేసును గూర్చి, యేసును ఎలా వెంబడించాలని అనే విషయాలను అననియ, పౌలులవలె మనం కూడా ఉండవచ్చును. దేవుడు మన ద్వారా లేక యేసుకు మనం పరిచయం చేసిన వారి ద్వారా ఎటువంటి కార్యాలను ఈ భూమి మీద చేస్తాడో మనం చూడకపోవచ్చు గానీ దేవుడు మన జీవితాల ద్వారా ఏమి చేశాడని మనం తెలుసుకున్నప్పుడు పరలోకములో మనమందరం ఆశ్చర్యపోతాం, ఆనందముతో నింపబడుతాం, పరవశులమై దేవునిని స్తుతిస్తాం.

## కంఠత వాక్యం

*అపొ.కార్య.1:8* "అయితే పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినప్పుడు మీరు శక్తి పొందుతారు. కాబట్టి, మీరు యెరూషలేములో, యూదయ సమరయ దేశాల్లో, ప్రపంచమంతటా నాకు సాక్షులుగా ఉంటారు అన్నాడు."

## నాటిక (భాగం 2)

వారు వెనక్కి తిరిగి వచ్చిన తరువాత, సౌలు అనబడిన వ్యక్తిలో జరిగిన అద్భుతమైన మార్పును చూసి వారు చర్చించుకుంటారు. దర్శనములో పౌలు చూచినదానిని వారు చూడాలనుకున్నారు గానీ గుడ్డివాడైన వ్యక్తి మరల చూపు పొందడం గొప్ప ఆశ్చర్యం. క్రైస్తవులను చంపడానికి ప్రయత్నించి, వారిని జైలుకు పంపించిన వ్యక్తిని దేవుడు రక్షించినప్పుడు, దేవుడు తనను కూడా రక్షించునని ప్రతినిధి తెలుసుకుంటాడు. అయితే దేనికొరకు రక్షించుకుంటాడు? ఎలాగైతే సౌలు (తరువాత పౌలు అని పేరు మార్చుకున్న వ్యక్తి) యేసును గూర్చి ప్రజలందరికి చెప్పడానికి ప్రపంచమంతా యాత్ర చేశాడో, పరిశుద్ధ గ్రంథములోని క్రొత్త నిబంధనలో కొన్ని పుస్తకాలను ఎలా వ్రాశాడో అనే విషయాన్ని గూర్చి క్లుప్తంగా నాయకుడు పంచుకుంటాడు! దేవుడు నా ద్వారా కూడా ఏదైనా చేయగలడని ప్రతినిధి చాలా సంతోష పడుతాడు.

## న్యాయం

కొంతమంది ఎవరితో ఎలా ప్రవర్తిస్తున్నారో అనే విషయమును గూర్చి మాట్లాడమని కొన్నిమార్లు దేవుడు మనలను ప్రేరేపిస్తాడు. మనం ఆయన నడిపింపుకు లోబడినప్పుడు అనేకమైన గొప్ప కార్యాలు జరుగుతాయి.

## జీవిత చరిత్ర (సర్కస్ చేసే వ్యక్తి)

ప్రదర్శనలో భాగంగా ఎక్కువ నైపుణ్యతతో, ఎగరడం, దూకడం, నృత్యం చేయడం లేక కర్ర, త్రాడు, మొదలగు వాటి మీద సాహస కృత్యాలు చేసే వ్యక్తిని సర్కస్ చేసే వ్యక్తి అని అంటారు.

బాధ్యతలు : కసరత్తు చేసేవాడు బలానికి సంబంధించి, ఏకాగ్రతకు సంబంధించి, ఎగిరేవాటికి సంబంధించి, సమతుల్యతకు సంబంధించి అనేకమైన నైపుణ్యతలను చూపించగలిగే సామర్థ్యంగల కళాకారుడు.


సర్కస్ చేసే వ్యక్తులు కళ మరియు క్రీడలు రెండు కలగలిపి చేయుదురు. క్రీస్తు పూర్వము అనేక సంవత్సరాల క్రితం ప్రజల మధ్యలో సర్కస్ చేసి చూపించేవారు, అనేకమార్లు ఆచార సంబంధ ఉద్దేశ్యాలలో తమ నైపుణ్యతలను ప్రదర్శించేవారు.

అవకాశాలు : సర్కస్ చేసే వ్యక్తి ఒకవేళ క్రైస్తవుడైతే జరిగే ప్రదర్శనలో ప్రజలను ఆకట్టుకోవడానికి లేక యేసును గూర్చి సాక్ష్యం ఇవ్వడానికి వారి ప్రదర్శనలు కూడా ఇవ్వవచ్చు. ఆరోగ్యంగా ఉండుటకొరకు సమయాన్ని

సద్వినియోగపరచుకోవడమునుగూర్చి నిజమైన ఆసక్తిని కలిగియుండుటకు క్రమశిక్షణ కలిగిన ప్రజలను మరియు నైపుణ్యతలు కలిగిన ప్రజలను ప్రోత్సహించవచ్చును.

సర్కస్ చేసేవారి విషయములో క్రీడాకారులు ఒకరిపట్ల ఒకరు పోటి పడి, అనేక విధములైన స్కోరులను పొందే క్రీడ అని చెప్పవచ్చు. పోటిలో పాల్గొనువారు తమ ప్రదర్శనలను బలపరచుకోవడానికి తమ్ముని ప్రోత్సహించే సంగీతాన్ని వేసుకొని, పలు విభిన్నమైన కసరత్తులను చేసి చూపించాలి. ఇలా చేయడంవలన ఎక్కువ ప్రజలను ఆకర్షించవచ్చును మరియు ఒక ఉత్తమమైన సాక్ష్యాన్ని ఇవ్వడానికి నడిపించవచ్చును.

## ప్రశ్నలు మరియు జవాబులు



నేను తీవ్రస్థాయిలో మారగలనా?

అవును మారగలరు, అయితే మనంతటికి మనమే దీనిని చేసుకోవాలని ప్రయత్నిస్తే, ఇది అసాధ్యమైన పనిగా మిగిలిపోతుంది. అయితే, మన జీవితాన్ని వదులుకొని, క్రీస్తు యేసునందుండే భావనలను మరియు ఆలోచనలను కలిగియుండాలన్నది ముఖ్య విషయం. ఈ విధంగా చేస్తే మనం చాలా తీవ్ర స్థాయిలో మారవచ్చు, ఎందుకంటే మన బలం దేవుని మీద ఆధారపడియున్నది. సంఘమును హింసించే పరిస్థితినుండి లోకాన్ని గొప్పగా ప్రభావితము చేసే వ్యక్తిగా దేవుడు ఉపయోగించుకునే పౌలుగా మారునంతగా, క్రొత్త నిబంధనలో ఎక్కువ పుస్తకాలు వ్రాసే వ్యక్తిగా పౌలు తీవ్ర స్థాయిలో మారినట్లుగా చూడగలం. అపొస్తులల కార్యముల గ్రంథము పౌలు యొక్క "సహనోపేతమైన కార్యాలను," మరియు ఆయన ఎంత తీవ్ర స్థాయిలో మార్పు చెందాడో అనే విషయమును వివరిస్తుంది.


2. దేవుడు నాకు చెప్పిన వాటిని నేను ఎందుకు అర్థం చేసుకోలేకపోవుచున్నాను?

దేవుడు ఒక్కొక్కరితో ఒక్కో విధంగా పని చేస్తాడు. ఇది ఎలా ఉంటుందంటే మీ చేతికుండే వ్రేళ్ళవలె ఉంటుంది; అవి ఒక్కొక్కటి ఒక్కో విధంగా పని చేస్తాయి గానీ అవన్నీ ఉపయోగకరమైనవే. మనం అర్థం చేసుకోనివాటిని మరియు వారి ఉద్దేశాల వెనుక ఉన్నటువంటి కారణాలు అర్థం కానప్పుడు, వారి చెప్పినవే మనం చేయాలని కోరుకోవడములో ఉండే కారణాన్ని మనకు కొన్నిమార్లు అర్థం కాదు. ఆ వ్యక్తికి దేవుడు చెప్పిన విషయాలను మనం అర్థం చేసుకోలేము. అలాగే పేతురు మరియు పౌలుగార్లతో కూడా జరిగియుండవచ్చు. పేతురు అన్య ప్రజలకు సువార్తను అంత ప్రభావితముగా వివరించలేదు గానీ ఈ పనిని దేవుడు పౌలుకు అప్పగించాడు.

## పద వినోద జవాబులు









## ఆట

***ఒక వైపునుండి మరొక వైపుకు***



ఉపాధ్యాయులు విద్యార్థులను రెండు గుంపులుగా విభజిస్తారు. వారిని రెండు పంక్తులుగా నిలువబెడుతారు. ఉపాధ్యాయులు సైగ చేసినప్పుడు, ఆట ఆడువారిలో ముందు నిలుచున్న విద్యార్థి అట్లాగే నిలువడి ప్రక్కకు పరుగెడుతూ ఉండాలి, అలా వెళ్తూ తమ చేతుల ద్వారా ముగింపు గీతను ముట్టాలి. వారు ముగింపు గీతను ముట్టిన తరువాత వెళ్ళినవారు వెళ్ళినట్లుగా వెనక్కి ప్రక్క వైపుకు నడుస్తూ వస్తాడు. గుంపులో ఉన్నవారందరూ వారిలా చేయాలి, వారు తిరిగి వచ్చి అక్కడున్న విద్యార్థికి చేతినివ్వాలి, ప్రక్కకు వెళ్లి నిలుచోవాలి. ప్రతి ఆటగాడు అలాగే చేస్తూ రావాలి, ప్రతియొక్కరు చేసి ముగించెంతవరకు అందరు ఆ ఆటను ఆడాలి. అందరికంటే ముందుగా ఎవరైతే ఆడి ముగిస్తారో, వారే గెలుపొందుతారు.



## హోం వర్క్ (ఇంటి వద్ద చేసే పని)

మీరు యేసును ఎలా నమ్ముకున్నారో, ఆయనను గూర్చి మీకెవరు చెప్పారో అనే విషయాలను మీ తరగతికి చెప్పండి. మీరు యేసును గూర్చి ప్రకటించేవారైతే, మీరు పాస్టరు అవుతారా, సువార్తికులవుతారా, లేక ఇతర ఏ పరిచర్యయైన చేయండి.

# నేను కూడా అలా కాగలనా?

13



పేతురు రక్షణను గూర్చి ప్రకటించాడు : అపొ.కార్య.2:14, 36-40

## నాటిక (భాగం 1)

పరిశోధకురాలు మరియు ప్రతినిధులిరువురు యేసు మరణం మరియు పునరుత్థానములను గూర్చి సంపూర్ణముగా ఒప్పుకున్నారు. దేవుడు వారిని ఉపయోగించుకుంటాడని కూడా ఒప్పుకున్నారు. ఎయితే ఎలా ఉపయోగించుకుంటాడు? యేసు పరలోకమునకు వెళ్లిపోయిన తరువాత శిష్యులు ఏమి చేశారని చూచుటకు వారు తిరిగి వెనకటి కాలానికి వెళ్లిపోవాలని నాయకుడు సలహా చెబుతాడు.

## పాఠం

అపొ.కార్య.2:1-14, 36-40 వచన భాగాలను చదవండి

పేతురుకు యేసు తెలిసినప్పటికీ తెలియదని అబద్ధం చెప్పాడు. ఇప్పుడు, యేసు మరణమునుండి లేచి వచ్చిన తరువాత అతను యేసును కలిసాడు. పేతురు అబద్ధం చెప్పినప్పటికిని, యేసు అతనిని స్వీకరించాడు, మరియు పేతురు పరిశుద్ధాత్మ దేవునిచేత నింపబడియున్నాడు. తన అంగలార్పు సంతోషముగా మార్చివేశాడు. దేవునియందు కనుగొనిన ఈ నూతన శక్తి తనను బలపరచి, ప్రజల దగ్గరికి వెళ్లి మాట్లాడే విధంగా చేసింది. అతను వారికి కొన్ని క్లిష్టమైన విషయాలనే చెప్పాడు గానీ రక్షణ మార్గాన్ని కూడా వివరించాడు.

మనమందరమూ తప్పుడు పనులనే చేశాము. మనం అబద్ధాలు చెప్పాం లేక స్వార్థపూరితముగా జీవించాం లేక ఇతరులను చిన్న చూపు చూశాం, మనం పాప క్రియలను చేశాం. అందుచేత మనం పాపములోనే పుట్టాం, మనం దేవుని నుండి దూరమైపోయాము. మనం ఆయన కుటుంబానికి వెలుపల పుట్టాము, అవమానములో జన్మించాం, మనం చీకటి మరియు మరణమనే శక్తి క్రింద జన్మించాం. అయితే ఒక మంచి శుభవార్త ఉంది! యేసు మనకొరకు సిలువలో మరణించి, తిరిగి లేచింది! యేసునందు విశ్వసించుట ద్వారా మన జీవితములోని పాపపు శక్తిని విరుగగొట్టబడినది. మరల దేవునితో సంబంధం కలిగియుండునట్లుగా మనకు సహాయము చేశాడు, మనకు కలిగిన అవమానమునంతటిని తీసివేసియున్నాడు మరియు ఆయన కుటుంబములోనికి శాశ్వతముగా చేర్చుకొనియున్నాడు. అంతేగాకుండా మనలను చీకటి శక్తినుండి స్వతంత్రులనుగా చేశాడు, ఇలాగే ప్రార్థన చేయాలని బైబిలులో ఎక్కడ లేదు, అయితే ఇది మాత్రం ఖచ్చితంగా జరుగుతుంది. యేసు ఎంతో సంతోషముతో మీ కొరకు ఎదురు చూస్తున్నాడు.

"ప్రభువైన యేసు నేను నిన్ను వ్యక్తిగతంగా తెలుసుకోవాలనుకుంటున్నాను. నా పాపముల కొరకు సిలువ మీద మరణించినందుకు మీకు వందనాలు. నా జివితమనే తలుపును తెరచియున్నాను, మిమ్ములను నా జీవితానికి రక్షకునిగాను మరియు ప్రభువుగాను స్వీకరించుచున్నాను. నా పాపములను క్షమించినందుకు, నాకు నిత్యజీవము ఇచ్చినందుకు మీకు వందనాలు. నా జీవితాన్ని మీ నియంత్రణలోనికి తీసుకొనండి. మీరు నన్ను ఎలా ఉండాలని కోరుకుంటున్నారో అలాగే ఉండునట్లు సహాయము చేయండి." మీరు ఇలా ప్రార్థన చేసినట్లయితే, పరలోకములో ఎంతో ఆనందం కలుగుతుంది!

## కంఠత వాక్యం


*యోహాను.3:16* "దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు. అందుకే ఆయన తన ఏకైక కుమారుణ్ణి ఈ లోకానికి ఇచ్చాడు. తద్వారా ఆయనలో విశ్వాసం ఉంచే ప్రతి వాడూ నశించకుండా నిత్యజీవం పొందుతాడు."

## నాటిక (భాగం 2)

వారు తిరిగి వచ్చిన తరువాత, బృందమంతా చాలా సంతోషంగా ఉంది. యేసును ఉపేక్షించిన జాలరివాడైన, అవిద్యావంతుడైన, ఒక గొప్ప సమూహము ఎదుట ఎంతో ధైర్యముగా మాట్లాడిన పేతురును వారు చూశారు. నాయకుడు పరిశోధకురాలిని మరియు ప్రతినిధిని ప్రోత్సహిస్తాడు, యేసునందు విశ్వసించిన ప్రతియొక్కరు యేసు క్రీస్తు శిష్యులు పరిశుద్ధాత్మను పొందుకున్నట్లుగా పరిశుద్ధాత్మను పొందుకుంటారు. ధైర్యముగా మాట్లాడుటకు, సంఘానికి మరియు దేవుని ప్రజలకు సేవ చేయుటకు సహాయము చేస్తాడు. పరిశోధకురాలు ఇప్పటికే యౌవ్వన పిల్లలకు మంచి చేయుటలో సహాయము చేస్తోంది మరియు ఇతర దేశాలనుండి కూడా క్రొత్త స్నేహితులను సంపాదించుకొనుచున్నది. ప్రతినిధి గోడకు వ్రేలాడదిసుకొనే వాక్యాలతో చేసే తన చిన్న వ్యాపారము వృద్ధి చేసికొనుచున్నాడు మరియు ఇవన్ని ఎలా జరుగుతాయని అతను ఎల్లప్పుడూ ఆసక్తిగా ఉంటాడు మరియు వీటిని అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తూ ఉంటాడు. యేసు జీవిత చరిత్రనుండి వారిరువురు అద్భుతమైన విషయాలను చూశారు. పరిశుద్ధాత్ముని సహాయముతో యేసుని గూర్చి ప్రజలకు చెప్పడానికి మరియు వారి జీవితాలలో యేసును స్వీకరించుటకు వీటన్నిటిని వారు ఉపయోగించుకోవచ్చు!

## న్యాయం

దేవుడు మిమ్ములను ఎంతగానో ప్రేమించియున్నాడు. మీరు నిత్యజీవం పొందునట్లుగా మీ కొరకు దేవుడు తన స్వంత కుమారుని ఇచ్చియున్నాడు!



ఇతరులకు మనలను సమర్పించుకొనుట ద్వారా ఇటువంటి ప్రేమను ఇతరులకు కనుపరుచుదాం.

## జీవిత చరిత్ర (జాలరి)

తమ జీవితమంతా చేపలను, ఇతర జలచర ప్రాణులను పట్టుకోవడానికి ఉపయోగించేవాడే జాలరి. జాలరులు తమును తాము పోషించుకొనుటకు కావలసిన చేపలను పట్టుకొని, అమ్ముకుంటారు. మనుష్యులు పుట్టినప్పటినుండి ఈ వృత్తి ఉనికిలో ఉన్నది.

బాధ్యతలు : చేపలను పట్టుకోవడానికి జాలరి సముద్రము మీదకి వెళ్లి, చేపలతో వెనుదిరిగి రావాలి. చేపలు పట్టుకునేవారికి అనేకమైన బాధ్యతలు మరియు పనులు ఇవ్వబడియుంటాయి. వారి వృత్తి ఏమనగా ఉపకరణములను సరిగ్గా ఉపయోగించుకోవడం, చక్కగా సముద్రం మీద ప్రయాణం చేయడం, చేపలను వేరు చేయడం, వాటిని ఐసులోనో లేక కంటేనరులో ఉంచడం, కొన్నిమార్లు వాటిని రుద్దడం కూడా చేయవలసి వస్తుంది (ఆక్టోపసును రుద్దలేదు), ఆ తరువాత వాటిని మార్కెట్టుకు తీసుకురావాలి.

అవకాశాలు : క్రైస్తవ జాలరి తన తోటి సిబ్బందితో పని చేసే అవకాశం ఉన్నది, వారు ఎక్కడ చేపలను పట్టుకుంటున్నారో, వారు ఎలాంటివి పట్టుకుంటున్నారో అనే వాటిని గూర్చి యథార్థముగా ఉండవచ్చు, మరియు వారు పట్టుకొనిన చేపలకు తగిన ధరను పెట్టడానికి యథార్థముగా ఉండవచ్చు. ప్రజలందరికొరకు వారు చాలా గొప్ప సేవను చేస్తున్నారు ఎందుకంటే అనేకమంది ప్రజలకు చేప చాలా ప్రాముఖ్యమైన ఆహారము మరియు ఈ ఆహారము అన్ని ధరలకు దొరకుతుంది, చాలా ఆరోగ్యకరమైన ఆహారము కూడా.

## ప్రశ్నలు మరియు జవాబులు

1. బహిరంగముగా సువార్త చేయడం కష్టమా?

ఇది ప్రతి యొక్క వ్యక్తిపైన ఆధారపడియుంటుంది. బహిరంగముగా సువార్త ప్రకటించుటకు, మనం తప్పకుండ బైబిలును పఠనం చేసి సిద్ధపడాలి మరియు ప్రజలకు ఆసక్తి పుట్టించే విషయాలను సిద్ధపరచుకోవాలి. దేవుని వాక్యమును బహిరంగంగా ప్రజలతో పంచుకొనుటకంటే ఒక వ్యక్తితో వ్యక్తిగతంగా మాట్లాడటం చాలా కష్టమనుకునేవారు ఉన్నారు. కాలక్రమేణ, మనం సువార్తను ఎలా ప్రకటించాలని మనం బాగుగా నేర్చుకుంటాం.


2. నేను చేసినవే చేసి చింతించడం ఎందుకు?

మనం మనుష్యులం మరియు మనలను బాధించే లేక దేవునికి విరుద్ధంగా నడుచుకునే వాటినుండి విడిపించబడెంత శక్తి మనకు లేదు. ఏది ఏమైనా, మన బలహీనతలలో బలాన్ని దేవుడు అందించగలడు. మనం చేయకూడదనుకునే విషయాలను మనం చేస్తూనే ఉంటాం గానీ కాలక్రమేపి మనం బలవంతులుగా మారడానికి దేవుడే సహాయం చేస్తాడు.

## పద వినోద జవాబులు




| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రే | ర | ణ | ప | ప్రే | ర | పో | దా | ని | త్య | త్యం | కు | దా | ని | ప్రే |
| పో | క్ష | దా | అం | కు | ప | రి | శు | ద్ధ | గ్రం | థ | ము | ప | జ | పో |
| ర | ణ | ప్రే | ధ | ప | పు | న | రు | ల్లా | సం | ప్రే | ర | కు | న | ర |
| ప్రే | ని | పో | కా | జ | కు | ప్రే | కా | పో | ని | ప | దా | ని | స | దా |
| దా | కు | ప | రం | ని | పో | జ | ర | కు | జ | ర | రి | ప్రే | మూ | అ |
| సం | తో | షం | ర | కు | కా | ని | పా | ప | ము | ప | చూ | జ | హం | ధి |
| దా | ప్రే | కు | టుం | బం | పో | సం | దా | ప్రే | జ | పో | పు | ని | పో | కా |
| సం | పో | ని | ర | దా | ప్రే | ప | ప్ర | స్తు | తిం | కు | సం | ర | దా | రం |
| పో | గొ | ట్టు | కొ | ను | ట | పో | ని | ర | దా | ప్రే | ప | పో | ప | ప్రే |



ఈ పాఠంలో మనము చూసిన యేసు యొక్క మూడు స్వభావములను వివరించండి.

క్షమాపణ
ప్రేమ
దయ

మనము పాపము చేసినప్పుడు యేసు మన జీవితములోనికి ప్రవేశిస్తే ఏమి జరుగుతుంది?


దేవునితో సంబంధం కలిగియుండుట
సిగ్గును తొలగిస్తుంది
పేతురువలె సంతోషమును కలిగియుండుట
రక్షణ

ఈ పాఠం ప్రకారము పాపము తెచ్చే మూడు పరిణామాలను వ్రాయండి.


సిగ్గు
దేవుని నుండి పరుగుట
మరణం

## ఆట

***మీ చీలమండలములను విడవద్దు***



ఉపాధ్యాయులు పిల్లలను మూడు లేక నాలుగు పంక్తులుగా నిలువబెడుతారు. సైగ చేసినప్పుడు, పంక్తిలో నిలువబడిన మొదటి విద్యార్థి తన చీలమండలమును ఒక చేత్తో పట్టుకొని, వారు గురిని చేరువరకు కాలును క్రిందకి విడవకుండ ఎంత సాధ్యమైతే అంత ఎక్కువ వేగంగా నడవాలి, ఆ గురిని ముట్టి, తిరిగి వచ్చి, మరొక విద్యార్థికి ఆ పనిని అప్పగించాలి. ఎవరైనా తమ కాలిని క్రిందకి పెడితే, వారు మరల ప్రారంభ గీత వద్దకు వెళ్ళాలి. ఎవరైతే ముందుగా ముగిస్తారో వారే ఈ ఆటలో గెలుపొందుతారు.




## హోం వర్క్ (ఇంటి వద్ద చేసే పని)

మీరు ఈ మధ్య కాలములో ఎవరితోనైనా అబద్ధం చెప్పినట్లయితే, ఆ వ్యక్తిని కలిసి, క్షమాపణలను అడగండి.